



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 14 నవంబర్ 2025

## ప్రతి పేదింటికి
# వెలుగులు తెచ్చే ప్రజా ప్రభుత్వం : మంత్రి పొంగులేటి

- మంగాపురం తండా అభివృద్ధికి ...7.65 కోట్లు
- బుద్దారం గ్రామాభివృద్ధికి...12.24 కోట్లు
- సీసీ రోడ్ల శంకుస్థాపన, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**నేలకొండపల్లి: సూర్య మేజర్ న్యూస్:**
రాష్ట్రంలో ప్రతి పేదింటికి వెలుగులు తెచ్చే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం ఆయన నేలకొండపల్లి మండలంలో పర్యటించి మంగాపురం తండా, బుద్దారం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.మంగాపురం తండాలో 30 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకు స్థాపన చేసిన మంత్రి, గత 20 నెలల్లో 57 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామని తెలిపారు. మంగా పురం-నాచేపల్లి మధ్య 4.50 కోట్లతో బీటీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని, రావిగూడెం -మంగా పురం తండా మధ్య 2.22 కోట్లతో బీటీ రోడ్డు పనులు పూర్తయ్యాయని వివరించారు. అదనంగా ?7 లక్షలతో అంగన్వాడీ భవనం నిర్మాణం కూడా పూర్తి చేసినట్లు

2లో

## 2 కోట్ల రూపాయలతో
# పురాతన ఆలయం పునర్నిర్మాణం.....

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
-అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
-ముదిగొండ మండలం గంధసిరి గ్రామంలో కాకతీయ కాలంనాటి పురాతన శివాలయం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పీపుల్స్ మార్చ్ పాదయాత్రలు ఇచ్చిన మాట ప్రకారం గంధసిరి గ్రామంలోని కాకతీయ కాలం నాటి పురాతన శివాలయం పునర్నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ సిఎం గురువారం ముదిగొండ మండలం గంధసిరి గ్రామంలో 2 కోట్ల రూపాయలతో చేపట్టిన కాకతీయ కాలం నాటి శ్రీ సుందర మల్లేశ్వర స్వామి ప్రాచీన దేవాలయం పునర్నిర్మాణ

2లో

# యస్.బి.ఐ.టి.కు ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డ్

2లో




## ఖమ్మం రైల్వే పోలీస్ స్టేషన్‌ను
# ఆకస్మిక తనిఖీ చేసిన రైల్వే ఎస్పీ



**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**
ఈరోజు అనగా తేదీ 13. 11. 2025న సికింద్రాబాద్ రైల్వే ఎస్పి శ్రీమతి చందన దీప్తిగారు, ఖమ్మం రైల్వే పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసినారు. వారి వెంట కాజీపేట రైల్వే డిఎస్పి శ్రీ కృపాకర్ గారు, ఖమ్మం రైల్వే పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి అంజలి గారు ఉన్నారు. రైలులో , రైల్వే స్టేషన్లలో, రైల్వే పరిధిలో జరుగు పలు నేరాల గురించి తెలుసుకొని తగు సూచనలు ఇచ్చినారు .పోలీస్ స్టేషన్ రికార్డులు తనిఖీ చేసినారు. పోలీసు సిబ్బంది యొక్క సంక్షేమం గురించి తెలుసుకొన్నారు. నిత్యం రైల్వే ప్రయాణికుల కోసం ప్రజల కోసం పనిచేసి వారి అభిమానాన్ని పొందాలని పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచాలని సూచించారు

# విస్తృత తనిఖీలతో చట్ట వ్యతిరే కార్యాకాలాపాల కట్టడి..

-అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరణ



3లో



# ఉగ్ర మూలాలపై పాలకుల నిర్లక్ష్యం..!

- ఖమ్మం..రోహింగ్యాలకు ఆశ్రయం, పరాయి దేశాలకు సమాచారం
- ఉగ్రవాదంపై గళమెత్తితే అణచివేత ధోరణి
- ప్రగతి కుంటుబడింది, ఉగ్రవాదం పెరుగుతోంది
- మీడియా సమావేశంలో నెల్లూరి కోటేశ్వరరావు విమర్శలు

3లో



# 2 కోట్ల రూపాయలతో పురాతన ఆలయం పునర్నిర్మాణం.....



**ముదిగొండ, నవంబర్ -13: సూర్య మేజర్ న్యూస్:**

పనులకు,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గంధసిరి గ్రామం చాలా ప్రత్యేకమైం దని, కాకతీయుల కాలం నాటి శ్రీ సుందర మల్లేశ్వర స్వామి దేవాలయం ఇక్కడ ఉండటం మన అదృష్టమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా ప్రత్యేక రాష్ట్రాన్ని సోనియా గాంధీ అందించారని తెలిపారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం, సమగ్ర వ్యవసాయ అభివృద్ధి, ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం, యువ తకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రపం చంతో పోటీపడుతూ పెట్టుబడులను ఆకర్షించడం వంటి అనేక ఆశలతో ప్రజలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన మొదటి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చ డంలో వైఫల్యం చెందిందని, ఆ సమయంలో ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకునేందుకు పీపుల్స్ మార్చ్ పేరుతో పాదయాత్ర చేశానని, ఆ సమయంలో గంధసిరి గ్రామం సందర్శన లో శిథిలావస్థలో ఉన్న శివాలయం గమనించడం జరిగిందని అన్నారు.కాకతీయ కాలం నాటి శివాలయం పునర్నిర్మాణ చేసే అవకాశం కల్పించాలని ఆ పరమేశ్వరుని ఆ రోజులలో ప్రార్థించామని, దేవుని ఆశీస్సులు, ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రెండు కోట్ల రూపాయలతో శ్రీ సుందర మౌలేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణం చేస్తున్నామని అన్నారు. మహాభారత సమయంలో కౌరవులు మరణించిన తర్వాత గాంధారి ఇదే గ్రామానికి వచ్చి ఇక్కడ శివుని స్థాపించి పూజించిందని ఇక్కడి శాసనాలు చెబుతాయని తెలిపారు. ప్రతాప రుద్రుడి సమయంలో ఇక్కడ పటిష్టమైన దేవాలయం నిర్మించడం జరిగిందని తెలిపారు. చారిత్రాత్మక ఆలయం పునర్నిర్మించే అదృష్టం లభించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇల్లు లేని పేదలు 10 సంవత్సరాల పాటు టిఆర్ఎస్ పాలనలో ఎదురుచూసి కళ్ళు కాయలు కాసి అలసిపోయామని ప్రజలు తన చేయి పట్టుకొని తెలిపిన విషయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ఆనాడే పాదయాత్ర సందర్భంగా తన చేయి పట్టుకొని ముదిగొండ మండలంలో ఆవేదన వ్యక్తం చేసిన ప్రియాంక అనే ఆడబిడ్డకు తాను హామీ ఇచ్చాను, నీ ఒక్కదానికే కాదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇల్లు లేని పేదలందరికీ ఐదు లక్షలతో ఇల్లు నిర్మిస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని వాళ్ళందరికీ ఇల్లు నిర్మిస్తున్నాం, ఆనాడు పాదయాత్రలో ఇచ్చిన మాట మేరకు ముదిగొండ మండలానికి చెందిన ప్రియాంకకు ఇల్లు కేటాయించామని తెలిపారు. ఒకటి కాదు రెండు కాదు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి దశలో 3500 చొప్పున నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈరోజు తాను వచ్చే క్రమంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుని కలిసి వారితో ఆనందాన్ని పంచుకున్న విషయాన్ని వివరించారు. ఈ ప్రభుత్వంప్రతి పైసా ప్రజల అవసరాలకు ఖర్చు పెడుతుంది, ఎట్టి పరిస్థితుల్లో దోపిడీకి గురి కానివ్వం, ప్రజల సొమ్ము దోపిడికి గురైతే అత్యంత ప్రమాదకరం అన్నారు. మన బిడ్డల భవిష్యత్తు మన భవిష్యత్తు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యారంగానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నాం అన్నారు. మన బిడ్డలు ప్రపంచంతో పోటీపడేలా అధికారంలోకి రాగానే బహిరంగ మార్కెట్లో పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు పెంచేందుకు కమిటీ వేసి 20% డైట్, 200% కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ప్రపంచీకరణ జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో చదువుకునే ప్రతి బిడ్డ ప్రపంచంతో పోటీపడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున నిర్మిస్తున్నాం అన్నారు. 2500 కోట్ల పెట్టుబడితో 25 ఎకరాల్లో ప్రతి పాఠశాల నిర్మాణం జరుగుతుంది అన్నారు. ఇందులో భాగంగా మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలం లక్ష్మీపురంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వడివడిగా సాగుతున్నాయి అన్నారు. మహిళలంతా ఆత్మగౌరవంతో బతకాలని వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం, ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తాం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఇందిరా మహిళా క్రాంతి పథకాన్ని గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు పూర్తిగా ఎత్తివేశారు కానీ మహిళల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి వడ్డీ లేని రుణాల పథకాన్ని ప్రారంభించామన్నారు. ఒక కుటుంబాన్ని నిటారుగా నిలబెట్టే శక్తి మహిళకే ఉంది వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. మధిర నియోజకవర్గంలో 60 వేల మంది మహిళా సభ్యులు ఉన్న ఇందిరా మహిళ డైరీ దేశానికి తలమానికంగా ఉండబోతోందనీ డిప్యూటీ సీఎం వివరించారు. నియోజకవర్గంలోని ఒక్కొక్క మహిళకు రెండు గేదలు పంపిణీ చేసి దేశంలోనే ప్రతిష్టాత్మక డెయిరీనీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దశలవారీగా గేదెల పంపిణీ ప్రారంభించామన్నారు. గత ప్రభుత్వం గ్రూప్ వన్, టు పరీక్షను నిర్వహించలేకపోయారు అని ఎద్దేవా చేశారు. పంటలు పండించి రైతులు, కూలి చేసి భూమి లేని వారు, వెల్డింగ్ పనులు చేసుకున్న వారు తమ బిడ్డల భవిష్యత్తు కోసం చెమటోడ్చి హైదరాబాదులో కోచింగ్ సెంటర్లకు పంపితే ఆ పది సంవత్సరాలు కాలంలో గ్రూప్- 1, గ్రూప్ 2 నిర్వహించలేకపోయారు అన్నారు. ఫలితంగా పోటీ పరీక్షలకు సిద్ధమైన యువత వయసు కూడా అయిపోయి పోగు చేసి పిల్లల కోసం పంపించిన తల్లిదండ్రులు ఆవేదనతో మిగిలిపోయారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించడమే కాదు ఎన్ని అడ్డంకులు ఎదురైనా నియామక పత్రాలు సైతం అందించాము అన్నారు. గ్రూప్ 2 నియామకాలు జరిపి పత్రాలు సైతం అందించాము అని తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాల పాటు రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారు, రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేయలేకపోయారు కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన అందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. గుడి, బడి, మార్కెట్ కు మహిళలు ఎక్కడికి వెళ్లినా రూపాయ ప్రయాణం ఖర్చు లేకుండా ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని తెలిపారు. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, ఈ సన్న బియ్యం బహిరంగ మార్కెట్లో కిలో 55 రూపాయలు పలుకుతుంది అన్నారు. ప్రతి ఒక్కరికి ఆరు కేజీల చొప్పున ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఆరు కిలోలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో ఈ ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు.ఎక్కడ ఉన్న ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాను, మధిర నియోజకవర్గ ప్రజలు వేసిన ప్రతి ఓటుకు గౌరవం తీసుకువస్తాను అన్నారు. మధిర ప్రజల ఇంటి బిడ్డగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని తెలిపారు.లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, కాకతీయ కాలంనాటి పురాతన శివాలయం నేడు పునర్నిర్మించుకోవడం చాలా సంతోషకరమని, ఎంతో ప్రాచీనమైన దేవాలయం డిప్యూటీ సీఎం చోరువతో దేవాదాయ శాఖ ద్వారా 2 కోట్ల రూపాయలు మంజూరు చేసి శంకుస్థాపన చేసుకుంటున్నామని తెలిపారు.శివాలయం పునర్నిర్మాణ పనులను దేవాదాయ శాఖ వారు వెంటనే ప్రారంభించి గంధసిరి గ్రామ ప్రజలకు ఆలయం త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ కోరారు. ఆలయ నిర్మాణ పనులను గ్రామ ప్రజలు పర్యవేక్షించాలని, మంచి శివాలయం గ్రామంలో ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగులు కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, తెలంగాణ దేవాదాయ శాఖ స్థపతి ఎన్. వాళ్ళినాయగం, మార్కెట్ కమిటీ చైర్మన్ లు అంబటి వెంకటేశ్వర్లు, నరసింహా రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదింటికి వెలుగులు తెచ్చే ప్రజా ప్రభుత్వం : మంత్రి పొంగులేటి

**మొదటిపేజీ తరువాయి**

తెలిపారు. మొత్తం మంగాపురం తండా అభివృద్ధికి ?7.65 కోట్ల నిధులు మంజూరు చేశామని వెల్లడించారు.బుద్దారం గ్రామంలో ?26 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించామని, నేలకొండపల్లి-గంద్రాయి బీటీ రోడ్డు పై 7 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి టెం డర్లు పూర్తి చేశామని చెప్పారు. గత 22 నెలల్లో బుద్దారం గ్రామాభివృద్ధికి మొత్తం 12.24 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. రెండు లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తయిం దని, రైతులకు మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు క్వింటాల్‌కు ?500 బోనస్ అంది స్తున్నామని చెప్పారు. రైతు భరోసా కింద ?9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్‌లో సన్నబియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథ కాలు విజయవంతంగా అమలవుతునా ్నయని తెలిపారు.గత ప్రభుత్వం పేదల గృహ నిర్మాణ పథకాలను విస్మరించిందని విమర్శిం చిన మంత్రి, ప్రజా ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను మం జూరు చేస్తామని, ప్రతి సోమవారం లబ్ధిదా రుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నా యని తెలిపారు.నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 58 మంది లబ్ధిదా రులకు 20.29 లక్షల విలువైన సిఎం ఆర్ఎఫ్ చెక్కు లను మంత్రి అందజేశారు.ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, పాలేరు నియో జకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొం డపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతా రాములు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీ డీఓ ఎర్రయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనా రాయణ, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. కు ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డ్

**ఖమ్మం సూర్య వైద్య విభాగం న్యూస్**



ఐ.టి.సి అకాడమీ ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బ్రిడ్జ్ కార్యక్రమంలో 2025 వ వార్షిక సంవత్సరానికి గాను స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలకు ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డ్ అందుకుందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. గురువారం హైదరాబాద్ లో నిర్వహించిన బ్రిడ్జ్ 2025 కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర ఐ.టీ. శాఖ మంత్రి పళనివేల్ త్యాగరాజన్ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం మూడు కళాశాలలను మాత్రమే ఎంపిక చేయగా, తమ కళాశాల మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. ఉన్నత విద్యా ప్రమాణాలలో విప్లవాత్మక మార్పులు రూపొందించినందుకు గాను ఈ అవార్డుకు కళాశాల ఎంపికైనట్లు తెలిపారు.డిజిటల్ విద్యను అందించడం, దిగ్గజ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం, ఇన్నోవేషన్ సెల్ ఏర్పాటు చేయడం, రీసెర్చ్ కు పెద్ద పీట వేయడం వంటి విప్లవాత్మక మార్పులు అందించడం ద్వారా తమ కళాశాల రాష్ట్ర స్థాయిలో గుర్తింపును సాధించిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఐ.సి.టి. అకాడమీ సహకారంతో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక రంగాలలో శిక్షణను ఇప్పించుటలో, అధ్యాపకులకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యా వ్యవస్థలో మార్పులు సాధించడం ద్వారా కళాశాల ఈ అవార్డును అందుకున్నదని కళాశాల వైస్ చైర్మన్ శ్రీ చైతన్య అభిప్రాయపడ్డారు.గత సంవత్సరంలో ప్రతిష్టాత్మక అటానమస్ మరియు న్యాక్ ఏం హెూదా కళాశాలకు వచ్చాయని ఈ సంవత్సరం ఐ.బి.యమ్. అవార్డుతో పాటు ఐ.సి.టి. అవార్డు దక్కించుకోవడం ఎంతో గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ అభిప్రాయపడ్డారు. తమ కళాశాలకు ఈ గుర్తింపును అందించడానికి సహకరించిన ఐ.టి.సి. అకాడమీ స్టేట్ హెడ్ బి. గోపాల్, రిలేషన్ షిప్ మేనేజర్ షేక్ గౌస్ పాషా కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా? జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర మూలాలపై పాలకుల నిర్లక్ష్యం..!

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల మత్తులో మునిగి తేలుతూ, ప్రజల భద్రతను పూర్తిగా విస్మరించింది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా జరిగిన ఉగ్రదాడుల మూలాలు ఖమ్మం నగరంలో ఉండటం అత్యంత బాధాకరం, ఆందోళనకరం అని భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు. గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన ప్రారంభమైన నాటి నుంచి ఖమ్మం నగరం స్లీపర్ సెల్స్ కార్యకలాపాలకు కేంద్రంగా మారుతోందని, ఈ నిర్లక్ష్యం వల్ల భవిష్యత్తులో ఈ నగరం హైదరాబాద్ పాతబస్తీ మాదిరిగా ఉగ్ర అడ్డాగా మారే ప్రమాదం ఉందని ఆరోపించారు . ఈ సున్నితమైన అంశాన్ని గతంలో అధికారులకు, కాంగ్రెస్ నేతలకు ఫిర్యాదు చేసినా, వారు పెడచెవిన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ మం త్రులు, ఖమ్మం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు, మేల్కొని, ప్రజల భద్రత అనే వాస్తవంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

**ఉగ్ర మూలాలపై పాలకుల మౌనం.**

దేశంలో ఇటీవల జరిగిన పలు ఉగ్రవాద ఘటనలకు సంబంధించిన మూలాలు ఖమ్మం నగరంలో ఉన్నాయనే నిఘా వర్గాల హెచ్చరికలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడంపై కోటేశ్వరరావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన ప్రారంభమైన దగ్గర నుంచీ ఖమ్మం నగరంలో స్లీపర్ సెల్స్ యాక్టివిటీ పెరిగిందనే ఆరోపణలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం నిఘా వైఫల్యాన్ని ఒప్పుకోవట్లేదు. ఇక్కడ ఉన్న కొందరు వ్యక్తులు రోహింగ్యాలకు ఆశ్రయం కల్పించడం వల్ల, ఇక్కడ జరుగుతున్న కీలక సమాచారం పరాయి దేశాలకు చేరిపోయే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు సంబంధించిన వ్యక్తులు ఖమ్మంలో యథేచ్ఛగా తిరుగుతున్నా పట్టించుకోకపోవడం, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే ప్రాధాన్యత ఇవ్వడం శోచనీయమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా, రాష్ట్రంలో చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించలేకపోయిందని, దీనికి మంత్రుల నిర్లక్ష్యం కమిషన్లపై ఉన్న అత్యధిక దృష్టినే కారణమని ఆయన ఎత్తిచూపారు. మంత్రులు తమ సమయాన్ని జిల్లా అభివృద్ధిపై కాకుండా, వ్యక్తిగత ప్రయోజనాలపైనే కేంద్రీకరిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఉగ్రవాదం వంటి అత్యంత సున్నితమైన, ముఖ్యమైన విషయంపై భారతీయ జనతా పార్టీ నాయకత్వం కాంగ్రెస్ పాలకులను ప్రశ్నించినప్పుడు, విమర్శలకు సమాధానం చెప్పడానికి బదులుగా, కేసులు పెట్టడం పరిపాటిగా మారిందని కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షం గళాన్ని అణచివేయాలని చూసే ధోరణి ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆయన అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉగ్ర మూలాలపై దృష్టి సారించి, ఖమ్మం భద్రతకు కట్టుబడి ఉండాలని, లేనిపక్షంలో బీజేపీ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దొంగల సత్యనారాయణ, గుత్తా వెంకటేశ్వర్లు ,నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, వీరెల్లి రాజేషు, బండారి నరేష్ ,సుదర్శన్ మిశ్రా, రవి రాథోడ్ ,రజినీ రెడ్డి , కృష్ణారావు, సురేందర్ రెడ్డి, సైదేశ్వర్ రావు, రవి గౌడ్, నెల్లూరి బెనర్జీ, బోయినపల్లి సురేష్ , సాయి కృష్ణ పాల్గొన్నారు.

# త్రివేణిలో కన్నుల విందుగా వార్షిక క్రీడా సంబరాలు









**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**
బాలల దినోత్సవ సందర్భంగా ఖమ్మం త్రివేణి ప్రైమరీలో వార్షిక క్రీడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ క్రీడాంశాలలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. కార్యక్రమం ప్రారంభంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ విద్యార్థులను మరియు అతిథులను అలరించింది. ఈ క్రీడా ఉత్సవ కార్యక్రమానికి అతిథులుగా ఖమ్మం నగరంలోని గురుదత్త నేత్రాలయకు చెందిన ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఎం నందనందన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడాంశాల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక శారీరక వికాసానికి అత్యంత తోడ్పాటును అందిస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మరియు వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ మరియు సందీప్ సిబ్బంది పాల్గొని విజేతలైన విద్యార్థులను అభినందించారు.

## టీఎస్ యుటిఎఫ్ కొణిజర్ల మండల 12వ మహాసభను జయప్రదం చేయండి...

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కొణిజర్ల మండల శాఖ 12వ మండల మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల కమిటీ గురువారం పిలుపునిచ్చారు.ఈ నెల 15వ తేదీన తనికెళ్ళలోని గురుకుల పాఠశాల వద్ద మధ్యాహ్నం 12 గంటల నుండి నిర్వహించబడుతుందని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి వీరస్వామి,మాదల ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలియజేసారు.ముఖ్యఅతిదులుగా జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్,పారుపల్లి నాగేశ్వరరావు హాజరవుతున్నారనీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం కోరుతూ వేదిక కానున్నదని తెలిపారు. మండలంలోని యుటిఎఫ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ప్రస్తుతం జరుగుతున్నటువంటి విద్యారంగ పరిణామాలను, న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా చర్చించడం జరుగుతుందని అంతేకాకుండా 2025 -26 నూతన కమిటీని ఏన్నుకొవడం వేదిక కానున్నదని వారు వివరించారు.సకాలంలో హాజరై విజయవంత%శీ% చేయాలని వారు పిలుపునిచ్చారు.

# విస్తృత తనిఖీలతో చట్ట వ్యతిరే కార్యాకాలాపాల కట్టడి..

### -అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరణ









**ఖమ్మం సూర్య క్రైమ్ న్యూస్**
నేరాల నియంత్రణ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ యంత్రాంగం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. విజబుల్ పోలీసింగ్ పటిష్ఠంగా అమలు చేస్తేనే నేరాలు, దొంగతనాలు నియంత్రణలో వుంటాయన్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అవసరం లేకున్న అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతున్న అనుమానిత వ్యక్తులు, వాహనాలు తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తున్నారు. అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా,పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు.

# నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇళ్లు

### -మాట మేరకు ఇందిరమ్మ ఇల్లు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
దశాబ్ద కాలంగా నిరీక్షించిన నేరవేరని కల.. నేడు ప్రజా పాలనలో ఇందిరమ్మ ప్రభుత్వం నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న తరుణానా, తన అభిమాన నాయకుడు, పేదల పెన్నిధి మధిర నియోజకవర్గ ముద్దుబిడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని గంధసిరి గ్రామంలో పెనుగొండ శివకృష్ణ, నాగమణి ల ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. నాడు పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో మాకు ఇళ్ళు లేదని మీకు చెప్పుకున్నామని.. మన ప్రభుత్వం రాగానే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తా అని మాట ఇచ్చారు.. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యింది అని చెప్పారు. బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నారా అని లబ్ధిదారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అడిగారు. సకాలంలో ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు వస్తున్నాయి అని చెప్పారు. మా అభిమాన నాయకులు మీరు మా ఇంటికి రావడం.. చెప్పలేని ఆనందం అని..మా జన్మ ధన్యమైంది అని సంతోషం వ్యక్తం చేశారు.

# గ్రామీణ ప్రాంత క్రికెటర్లను ప్రోత్సహించడమే టీసిఏ ప్రధాన లక్ష్యం

-తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ గోల్డ్ కప్ టోర్నమెంట్
- టి సి ఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ప్రదీప్ కుమార్ వీరేష్ గౌడ్
-గోల్డ్ కప్ జోనల్ టీం సెలక్షన్ కు షెడ్యూల్ ప్రకటించిన డాక్టర్ ప్రదీప్ కుమార్
- హెచ్సీఏ అక్రమాల పరంపరను విమర్శించిన టి సి ఏ ఖమ్మం జిల్లా బాధ్యులు
- ఐదు జోన్ల నుండి 30 జట్ల ఎంపికకు రంగం సిద్ధం, -మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన టిసిఏ బాధ్యులు





**ఖమ్మం బ్యూరో నవంబర్ 13**

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ కు ముందస్తుగా ఐదు జోన్లలో ఒక్కో జోన్ నుంచి ఐదు జట్లను ఎంపిక చేసేందుకు ఈనెల 18వ తేదీ నుంచి ఆయా జోన్లలో ఓపెన్ సెలక్షన్స్ జరుగుతాయని టి సి ఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ వీరేష్ గౌడ్ తెలిపారు గురువారం ఖమ్మం లోని సీక్వెల్ రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈస్ట్ జోన్ పరిధిలోకి వచ్చే ఖమ్మం భద్రాది కొత్తగూడెం సూర్యాపేట కోదాడ మహబూబాబాద్ వరంగల్ భూపాల్ పల్లి ములుగు పరకాల హనుమకొండ స్టేషన్ ఘన్పూర్ జిల్లాల నుండి ఆరు క్రికెట్ జట్లను సెలక్షన్ చేసి ఫైనల్ టోర్నమెంట్ కు పంపిస్తామన్నారు నవంబర్ 18 వ తేదీ నుంచి ఖమ్మం జిల్లా వేపకుంట్ల గ్రామంలోని ఎస్ ఎస్ క్రికెట్ గ్రౌండ్ లో ఉదయం 9 గంటల నుండి ఓపెన్ సెలక్షన్ నిర్వహిస్తామని వారు తెలిపారు క్రికెట్ పోటీల్లో సెలక్షన్ కు వచ్చే అభ్యర్థులు తమ డేటాఫ్ బర్త్ తో ఉన్న ఆధార్ కార్డు గాని పుట్టిన తేదీని ధ్రువీకరించే పాన్ కార్డు పదో తరగతి మెమో ఏదో ఒకటి తీసుకొని రావాలని డాక్టర్ ప్రదీప్ కుమార్ కోరారు తెలంగాణ గోల్డ్ కప్ కు సంబంధించి ఫైనల్ షెడ్యూల్లో నవంబర్ చివరి వారంలో విడుదల చేస్తామని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు ఈస్ట్ వెస్ట్ నార్త్ సౌత్ సెంట్రల్ జోన్లు కలుపుకొని మొత్తం ఐదు జోన్ల నుంచి ఒక్కోజోన్ తరపున ఆరు జట్లను ఎంపిక చేసి మొత్తం 30 జట్లతో కలిపి గోల్డ్ కప్ టోర్నమెంటుకు ఆడేలా ఎంపిక చేస్తున్నామన్నారు క్రికెట్ సెలక్షన్కు వచ్చేవారుక్రికెట్ సెలక్షన్కు వచ్చేవారు ఏమైనా సందేహాలు ఉంటే 9848882551, 7989134190 నంబర్లకు ఫోన్ చేసి ఎంట్రీలను నమోదు చేసుకోవాలని సూచించారు ఈస్ట్ జోన్ తరపున ఖమ్మం జిల్లాలో జరిగే క్రికెట్ జట్టు ఎంపిక సంబంధించి ఆసక్తి ఉన్నవారు నేరుగా ఓపెన్ సెలక్షన్ లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

**గ్రామీణ ప్రాంత క్రికెటర్లకు పెద్దపీట వెయ్యడమే టిసిఏ లక్ష్యం...**

2025 తెలంగాణ గోల్డ్ కప్ ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని జిల్లాలు అన్ని మండలాలను కలుపుకొని ఒక రూరల్ క్రికెట్ ని డెవలప్ చేయడం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ గోల్డ్ కప్ 2025 నిర్వహిస్తున్నామని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు.కానీ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ గతంలో దుర్వినియోగం పాల్పడి చేసిన తప్పులన్నీ కూడా రుజువై ఈరోజు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు అందరూ కూడా జైల్లో ఉన్నారని వారు తెలిపారు. హెచ్ సి ఏ చేసిన అవినీతి మనందరికీ తెలిసిందే అని అని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఒక కొత్త ఫామ్ తీసుకుని నిజాయితీగా నిక్కచ్చిగా పనిచేద్దామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో ప్రతి జిల్లాలో క్రికెట్ ని అభివృద్ధి చేయాలనేది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ లక్ష్యం అన్నారు. తెలంగాణ గోల్డ్ కప్ నవంబర్ ఆఖరివారం నుంచి డిసెంబర్ వరకు ఉంటుందన్నారు. ఖమ్మం జిల్లా క్రికెటర్లకు మొండి చేయి చూపిన హెచ్ సి ఏ గత 30, 35 సంవత్స రాలుగా జిల్లా క్రికెట్ దుస్థితి ఏంటి అనేది మనందరం కూడా చూసాము.. ఇందులో చాలామంది క్రికెట్ కోసం వాళ్ళ జీవితాల్ని కూడా త్యాగాలు చేసి అటు ఇటు గాని సిచువేషన్ లో ఉన్నారు... టాలెంట్ ని డెవలప్ చేయాలంటే వాళ్ళ టాలెంట్ బయటకు తీసుకురావాలని డా. ప్రదీప్ కుమార్ తెలిపారు. ఖమ్మం జిల్లా క్రికెట్ కి ఒక మంచి పేరు తీసుకురావాలి అనే ఒకే ఒక్క ఉద్దేశం తో కమిటీ ఫామ్ చేయడం జరిగింది. ఇంతకుముందు ఎప్పుడు లేని విధంగా ఈ సెలక్షన్స్ ఉండబోతోందని వారు తెలిపారు.

**హెచ్ సి ఏ అక్రమాల పుట్ట... నరాల నరేష్ మోహన్ నాయుడు**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ క్రికెటర్ల పాలిట చీడపురుగుల మారిందని ఎన్నో ఆశలతో క్రికెట్ కోసం త్యాగం చేసిన వారికి అన్యాయం చేసిందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు అన్నారు. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు పోటీగా వచ్చినటువంటి వ్యవస్థ కాదు.. 1986 లోనే పాలవాయి గోవర్ధన్ రెడ్డి గారు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ స్థాపించడం జరిగిందని నరేష్ మోహన్ తెలిపారు. 2014లోనే బీసీసీ ఆమోదంతో ఇది ముందుకెళ్ళింది మీకు తెలిసి చేస్తున్నటువంటి అన్యాయాలు అక్రమాలు అరాచకాలు దృష్టిలో ఉంచుకొని తెలంగాణ గ్రామీణ క్రీడాభివృద్ధి కోసం ప్రతి జిల్లాలో కూడా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ తరపున కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా సెలక్షన్ చేయాలని ఒక ఉద్దేశాన్ని ముందుకు తీసుకు వచ్చినట్టు తెలిపారు. ప్రతి సంవత్సరం వచ్చినటువంటి 30 లక్షల రూపాయల్లో సదుపాయాలు కాకుండా ఈ డబ్బులు దుర్వినియోగం చేసి ఎంతోమంది క్రీడాకారుల భవిష్యత్తుని నాశనం చేసిన ఘనత ఖమ్మం జిల్లా సెక్రటరీకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెటర్ అసోసియేషన్ కోశాధికారి వీర్ల రవికుమార్ ఉపాధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు జాయింట్ సెక్రెటరీ వీడిఐ రాజీవ్ రాజ్ క్రికెటర్లు ఎండి ఇర్షాద్ రాజశేఖర్ వెంకట్ ఫణి ఖయ్యూం రాధిక, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజా కవి కాళోజీ 23వ వర్ధంతి వేడుకలు

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

మధిర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం తెలంగాణ ఉద్యమకారుడు కాళోజి నారాయణరావు 23వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ మధుర నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై కాలేజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కాళోజి పాత్ర ఎంతో ఉందని అందుకే కాళోజి జయంతిని రాష్ట్ర భాషా దినోత్సవం గా ప్రకటించి ఆయనను గౌరవించుకున్నాం అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కాళోజీ తన గళాన్ని, కలాన్ని ఆయుధంగా వాడారని కొనియాడారు. సీమాంధ్ర పెట్టుబడి దారులతో పాటు రాష్ట్ర సాధనకు అడ్డుగా నిలిచిన స్థానిక నాయకులపై కూడా కాళోజీ విమర్శనాస్త్రాలు సంధించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి



మాజీ కౌన్సిలర్ వైవిఅప్పారావు ముత్తవరపు ప్యారి ఇక్బాల్ ఆళ్ల నాగబాబు మాజీ సర్పంచ్ బొగ్గుల వీరారెడ్డి బోనకల్ మండల నాయకులు గంగవరపు రామకృష్ణ కపిలవాయి జగన్ వేల్పుల శివ రమేషు చీదిరాలా రాంబాబు అక్బర్ లంకె మల్ల నాగేశ్వరరావు ఆవుల గోపి దిల్ వంగవీడు చాపల సొసైటీ ప్రెసిడెంట్ దర్శి నాగేశ్వరరావు షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన జిల్లా స్థాయి బాలబాలికల వాలీబాల్ క్రీడలు

**-క్రీడాకారులను అభినందించిన జిల్లాఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగిరెడ్డి మధిర ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి**



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

మధిర టివిఎం గవర్నమెంట్ పాఠశాలలో జరుగుతున్న అండర్-14 మరియు అండర్ 17 జిల్లా స్థాయి బాలబాలికల వాలీబాల్ పోటీలు బుధవారం అట్టహాసంగా ముగిశాయి. క్రీడాల ముగింపు సందర్భంగా క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు జిల్లా ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ నాగిరెడ్డి తో కలిసి మధిర ఎక్సైజ్ సీఐ జంపాల రామ్మూర్తి పాల్గొని క్రీడాకారులను అభినందించారు. రెండు రోజులపాటు జరిగిన వాలీబాల్ క్రీడలలో అండర్ 14 బాలుర విభాగంనుండి ఖమ్మం నార్త్ జట్టు ప్రథమ స్థానం, ఖమ్మం సౌత్ రెండో స్థానం, ఏన్కూరు జట్టు మూడో స్థానం.బాలికల విభాగం నుండి ఖమ్మం సౌత్ జట్టు ప్రథమ స్థానం, ముదిగొండ రెండో స్థానం, ఎర్రుపాలెం మూడో స్థానం దక్కించుకుంది.అండర్ 17లో బాలికల విభాగం నుండి ఖమ్మం సౌత్ జట్టు ప్రథమ స్థానం, ముదిగొండ రెండో స్థానం, ఎర్రుపాలెం మూడో స్థానం దక్కించుకుంది.బాలుర వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌లో ఖమ్మం జట్టు వరంగల్ జట్టును ఓడించి విజేతగా నిలిచింది.

# అయ్యప్ప పీఠానికి కలశ పాత్రలు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కారేపల్లి నవంబర్ 13)సింగరేణి గ్రామంలో గంగమ్మతల్లి కమ్యూనిటీ హాల్ అయ్యప్ప పీఠానికి దాతలు కలశ పాత్రలను గురువారం అందజేశారు. ఓరుగంటి రాజు దంపతులు అయ్యప్ప పీఠంలో పూజలకు అవసరమైన ఐదు రాగి పాత్రలను పీఠం గురుస్వాములకు అందజేశారు.దాతలను గురుస్వాములు దీవించి తీర్థాప్రసాదాలు అందజేశారు.అయ్యప్ప దీక్షాదారులకు అల్పాహారాన్ని కారేపల్లికి చెందిన యర్ర సాయి అందజేశారు.ఈకార్యక్రమంలో పీఠం గురుస్వాములు పాలిక సారయ్య,గుగులోత్ రాందాస్,పాలిక శ్రీనివాస్,సంగు సాయి, కేతుమళ్ల శ్రీనివాస్,కనక వరప్రసాద్,దంతాల వెంకటేశ్వరు ,పాలిక రమేష్, కట్ట రమేష్, ముక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఖమ్మం రూరల్ సూర్యా మేజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలం ఉదయం 09 :00 గం నుండి 12:00 వరకు విద్యుత్ సరఫరా అంతరాయం. 33/11 KV వరంగల్ క్రాస్ రోడ్ సబ్ స్టేషన్ మరియు33/11 KV పెద్ద తండా సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి పెద్దతండా,అండ్ 11కేవి గుర్రాల పాడు ఇండస్ట్రీల్-2 ఫీడర్ లలో మయింటెన్స్ కలదు, కావున బిషప్ హౌస్ ఏరియా,జలగం నగర్, చిన్న తండా బిబిఎం స్కూల్ ఏరియా టీచర్ కాలనీ సాయి ప్రభా తనగర్, నాయుడు పేట, గుర్రాలపాడు, తెల్దారుపల్లి, మద్దులపల్లి పంచాయితీలా పరిధి లలో విద్యుత్ సరఫరా కి అంతరాయం ఉంటు ంది.కావున గృహ వినియోగదారుల ,ఇండస్ట్రియల్ వినియోగదా రులు, వ్యవసాయదారులు గమనించి సహకరించాలని విద్యుత్ ఏఈ ప్రభాకర్ కోరుతున్నారు.

# మిరపలో వచ్చే వేరు కుళ్ళు నివారణ చర్యలు

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:



ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మిరప లో వచ్చే వేరు కుళ్ళు నివారణ చర్యలు ముఖ్యంగా మిరప వేరు కుళ్ళు వచ్చే అవకాశం ఉంది దీని నివారణ చర్యల్లో ముఖ్యమైనది .నీటి యాజమాన్యం అనగా ఎక్కువ నీటి తడులు ఇవ్వకుండా ఉండాలి. వేరుకుళ్ళు తో ఎండిపోయిన లేదా చనిపోయిన మొక్కలను వెంటనే వేళ్ళతో తీసివేయాలి.200 లీటర్ నీటిలో 5kg ట్రైకోడర్మా విరిడే మరియు 3 kg సూడోమోనాస్ మరియు 10 kg బెల్లం కలిపి 24 గంటల తర్వాత అన్ని మిరప మొక్కల పాదులు తడుపుకోవాలి.కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 kg మరియు కోసైడ్ కాపర్ 2గ్రామ లీటర్ నీటిలో కలిపి లేదా రోకో 2గ్రామ లీటర్ నీటిలో పిచికారీ చేయాలి. అని పి.అపర్ణ ఉద్యాన అధికారి పాలేరు డివిజన్ తెలిపారు.

# పి. ఎస్. ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షూస్ పంపిణీ కార్యక్రమం

**– ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు**



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:

పి. ఎస్. ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని వరంగల్ క్రాస్ రోడ్డు, మారుతీ నగర్ 29 వ వార్డు నందు గల మండల పరిషత్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు షూస్ పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, వెంపటి వెంకన్న, అంబటి సుబ్బారావు,కర్లపూడి భద్రకాళి,కేసిరెడ్డి సురేష్ రెడ్డి, సుంకర రమేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్:



కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికిచెందిన మండల కాంగ్రెస్ నాయకులు శీలం పుల్లయ్య మనవ రాళ్లుచి. రిత్విక పుష్పాలంకరణ లిఖిత్ రోషన్ ,ల పంచ కట్టు వేడుక ఖమ్మంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి, మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిరంజీవు లను అక్షింతలు వేసి దగ్గరికి తీసుకుని ఆశీర్వదించారు. కరోనా సంక్షోభ సమయంలోవారి కన్న తండ్రి శీలం ముత్తారావు కేవలం 27 సంవత్సరాల వయసులో మరణించడం చాలా విషాదకరమని, అయినా పిల్లలు ధైర్యంతో పాఠశాలకు వెళ్లి ఉన్నతంగా ప్రథమ శ్రేణిలో చదవటం చాలా గొప్ప విషయమని, ఇలాంటి పిల్లలను భగవంతుడు చల్లగా చూడాలని ఆశీర్వదించారు. ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా నన్ను అడగమని, తప్పకుండా సహాయం చేస్తానని వారి తల్లి అపర్ణ కు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల వెంకటేశ్వర్లు,మండల మైనారిటీ నాయకులు ఎస్.కె రబ్బానీ పాషా, మేకల లక్ష్మీనారాయణ, జక్కంపూడి వెంకటేశ్వర్లు మండల ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గుగులోతు రవి, ఉబ్బని నాగార్జున చల్ల మల్లయ్య, దేరంగుల తిరపయ్య చల్ల పెద్ద మల్లయ్య, శీలం జమాలు చొప్పరి వెంకన్న బంధువులు మరియు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్ట్ చేయూత

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ నందు చనిపోయిన వారి కుటుంబాలకు పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా రూ. 10 వేలు చొప్పున అందజేత.నిరుపేద, సామాన్య కుటుంబాలను ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుండే పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్.. ఎదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్ లో మరోసారి తమ మానవత్వాన్ని చాటుకుంది. అక్టోబర్ 15వ తేదీ నుంచి 31వ తేదీ వరకు వివిధ కారణాల వల్ల మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ట్రస్ట్ తరఫున గురువారం సహాయక కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో నడుస్తున్న పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్, మరణించిన ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేసింది.

**వరంగల్ క్రాస్ రోడ్ లో 2 కుటుంబాలకు సాయం పంపిణీ**

కాంగ్రెస్ నాయకులు, అభిమానుల సానుభూతి ఈ కార్యక్రమంలో



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. వెంకన్న,రమేష్, చారి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మృతుల కుటుంబాలను ఆత్మీయంగా పలకరించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తమ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న ఈ సహాయం పట్ల వరంగల్ క్రాస్ రోడ్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఇండోర్ లేదా ఔట్ డోర్ గేమ్ లో రాణించాలి

## -సంక్షేమ గురుకులాల సొసైటీ కార్యదర్శిసొసైటీ కార్యదర్శి బడుగు సైదులు



వైరా రూరల్ (సూర్య న్యూస్):- ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఏదో ఒక గేమ్ లో రాణించాలని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలల సంస్థ సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు అన్నారు. రెండు రోజులుగా ఖమ్మం జిల్లా వైరా మండలం ముసలిమడుగు ( రెబ్బవరం) బాలికల పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి సైదులు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రిన్సిపాల్ రాధిక అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమం లో సైదులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు గేమ్స్ మరియు స్పోర్ట్స్ లో రాణించాలని, జిల్లా స్థాయి లో విజేతలైన విద్యార్థులను రాష్ట్ర స్థాయి గేమ్స్ కు,రాష్ట్ర స్థాయిలో విజేతలైన విద్యార్థులను జాతీయ స్థాయి గేమ్స్ కు ఎంపిక చేసి తీర్చి దిద్దుతామని స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం లాగే ఉత్తీర్ణతా శాతం బాలికలు పై చేయి సాధించాలని అన్నారు. గేమ్స్ మరియు స్పోర్ట్స్ లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గేమ్స్ లో ప్రతి విద్యార్థినికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ నెల 15 నుండి 25 వరకు జిల్లా స్థాయి సాహిత్య, సాంస్కృతిక, వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు వచ్చే నెలలో రాష్ట్ర స్థాయి కల్చరల్ కార్నివాల్ పాల్గొంటారని అన్నారు. ముసలిమడుగు (రెబ్బవరం) వేదిక నుండే (బాలుర) గేమ్స్ మరియు స్పోర్ట్స్ ముగింపు కార్యక్రమం కూడా నిర్వహించారు. కార్యక్రమం ఆర్ సి ఓ చింతమల్ల రాంబాబు, ఖమ్మం ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి సి ఓ సుష్మ,



బ్యూల రాణి జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు. గేమ్స్ మరియు స్పోర్ట్స్ విజేతలు. అండర్ 14 విభాగం లో ఓవరాల్ ఛాంపియన్ గా ముసలిమడుగు స్కూల్ నిలిచింది. వ్యక్తి గత ఛాంపియన్ షిప్ ను వైరా స్కూల్ విద్యార్థిని భానుతేజ గెల్చుకున్నది. అండర్ 19 విభాగం లో లంకపల్లి స్కూల్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ గెల్చుకోగా వ్యక్తిగత ఛాంపియన్ గా సత్తుపల్లి స్కూల్ విద్యార్థిని ఎస్ మాధురి గెలుచుకున్నారు. బాలుర అండర్ 14 విభాగం లో ఓవరాల్ ఛాంపియన్ గా కూసుమంచి స్కూల్ ,వ్యక్తి గత ఛాంపియన్ గా అదే స్కూల్ కు చెందిన కె యశ్వంత్ గెలుచుకున్నాడు.అండర్ 19 విభాగం లో రఘునాథపాలెం స్కూల్ ఓవరాల్ ఛాంపియన్,వ్యక్తి గత ఛాంపియన్ అదే స్కూల్ కు చెందిన ఆర్ రామ్ కిషోర్ గెలుచుకున్నాడు. ఖమ్మం జిల్లా గేమ్స్ మరియు స్పోర్ట్స్ బాలురు 520,బాలికలు 520 మంది పాల్గొన్నారని, ఈ నెల 6 నుంచి 8 వరకు ఖమ్మం జిల్లా స్థాయి అండర్ 17 బాలుర విభాగం లో ఓవరాల్ ఛాంపియన్ గా కూసుమంచి, బాలికల విభాగం లో ముసలిమడుగు ( రెబ్బవరం) ఓవరాల్ ఛాంపియన్ షిప్ గెల్చుకున్నట్లు తెలిపారు.

# ప్రమాద బాధితునికి పరామర్శ



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి కారేపల్లి నవంబర్ 13) మండలం చింతలపాడు గ్రామానికి చెందిన వాంకుడోత్ రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలయ్యాడు. అతనిని బీఆర్ఎస్ కారేపల్లి మండల మాజీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ ప్రధాన అనుచరుడు అజ్మీర వీరన్న గురువారం పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే ఆదేశాలతో ఆయన చింతలపాడు వెళ్లి రేష్ను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానికులు బాదావత్ అనిల్ ,వాంకుడోత్ పూర్ణ, ప్రశాంత్, సతీష్, హరిప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ వాసి అత్యవసర వైద్య చికిత్సకు..

## రూ.1.25 లక్షల ఎల్ఓసీ మంజూరు పత్రం అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం (సూర్య బ్యూరో):



హృదయ సంబంధిత తీవ్ర వ్యాధితో బాధపడుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కు చెందిన మిరియాల శివరామకృష్ణ అత్యవసర వైద్య చికిత్స కోసం.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం రూ.1.25 లక్షల ఎల్ఓ సి పత్రం మంజూరు చేసింది. ఈ మేరకు.. గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో ఎంపీ రఘురాం రెడ్డి.. బాధితుడి తండ్రికి ఎల్ఓ సీ అందజేశారు. నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( నిమ్స్)లో జరిగే ఈ శస్త్ర చికిత్స విజయవంతమై.. పూర్తి ఆరోగ్యంతో.. కోలుకోవాలని ఆకాంక్షించారు. తమ విజ్ఞప్తి మేరకు వెంటనే స్పందించి.. అత్యవసర ఆపరేషన్ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఎల్ఓసి మంజూరు చేయించిన ఎంపీ రఘురాం రెడ్డికి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# భావితరాలకు మనం అందించే అతి గొప్ప ఆస్తి విద్య.....

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-కేజీబీవీ విద్యార్థులకు ప్లే గ్రౌండ్ అందించేందుకు కృషి**

**-కొక్కిరేణి గ్రామంలో 7 కోట్ల 21 లక్షలతో అభివృద్ధి పనులు మంజూరు**

**-తిరుమలయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**








**ఖమ్మం, బ్యూరో/తిరుమలాయ పాలెం సూర్య మేజర్ న్యూస్:-** భావితరాలకు మనం అందించే అధిక ఆస్తి విద్య మాత్రమేనని దానికోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు పెడుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి కొక్కిరేణి గ్రామంలో 3 కోట్ల లక్షలతో తిరుమలాయపాలెం నుండి పోచారం రోడ్డు స్లాబు కల్వర్టు నిర్మాణ పనులకు, తిరుమలాయపాలెం గ్రామంలో 61 లక్షలతో చేపట్టిన కెజిబివి భవన మరమ్మతు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేజీబీవీ తిరుమలాయపాలెం మరమ్మత్తు పనులకు 61 లక్షల రూపాయలు మంజూరు చేసుకున్నామని, డైనింగ్ హాల్, గ్రిల్, దోమల తెర, మొదలగు మరమ్మతు పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చూడాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

తిరుమలాయపాలెంలో ఐటిఐ ప్రభుత్వం మంజూరు చేసిందని, దానిని మెయిన్ రోడ్డు వద్ద షిఫ్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అక్కడ భూమి దొరికితే, ఇక్కడ ఖాళీగా ఉండే మూడు ఎకరాలు కేజీబీవీ ప్లే గ్రౌండ్ కోసం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చిన్నారుల బాధలు గమనించి 40 శాతం డైట్ చార్జీలు,200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంచడం జరిగిందని అన్నారు. భావితరాలకు అందించే ఆస్తిగా పరిగణించి విద్య, వైద్యం రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. 22 నెలల కాలంలో కొక్కిరేణి గ్రామంలో అభివృద్ధి పనులకు 7 కోట్ల 21 లక్షల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు. అభివృద్ధి సంక్షేమం సమ ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రెండు లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తి చేసామని , రైతన్నలకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, రైతు భరోసా క్రింద 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతింటి కార్యక్రమం విస్మరిస్తే ప్రజా ప్రభుత్వంలో మొదటి సంవత్సరం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, కొక్కిరేణి గ్రామంలో మొదట విడత 34 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, మిగిలిన అర్హులకు రాబోయే 3 విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు ఖాతాలలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలోని విద్యార్థులు మంత్రివర్యుల ద్వారా, పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా రెండు రకాలుగా లాభ పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం తరపున ఇవ్వలేని కార్యక్రమాలను కూడా పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా సహాయం అందిస్తున్నారని అన్నారు. విద్యార్థులు ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ బాగా చదువుకొని ఎదిగి గొప్ప స్థాయికి చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కేజీబీవీలలో 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల అదనపు కలెక్టర్ సిబ్బందిని అభినందిస్తూ ఇంటర్ విద్యార్థులలో కూడా ఉత్తీర్ణత పెరగాలని, నీట్ , జెఈఈ పరీక్షలు మంచి ర్యాంకులు సాధించి దేశంలోనే అత్యుత్తమైన సంస్థలలో సీటు సంపాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైని, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీషర్టు, ప్యాంట్లు వితరణ

**-యూటీఎఫ్ నేత మిత్రుల ఔదార్యం**




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి కారేపల్లి నవంబర్ 13)మండలం గాదెపాడు ప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులకు దాతల సహకారంతో టీషర్టు, ప్యాంట్లు,ఐడీ కార్డులను గురువారం వితరణ చేశారు.టీఎస్‌యూటీఎఫ్ నేత బానోత్ మంగీలాల్ మిత్రబృందం మను, తఅప్తేష్ షా, జయసుధ ల ఆర్థికసాయంతో విద్యార్థులకు డ్రస్‌లను కాంప్లెక్స్ హెచ్ఎం శారధ చేతుల మీదిగా విద్యార్థులకు అందడేశారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు నభ్యసిస్తారని వారు ఆర్థికంగా వెనబాటు ఉంటారే తప్ప, విజ్ఞానం, నైపుణ్యాలలో వెనకబాటు లేరని తలంచి దాతలు విద్యార్థులకు కావల్సి డ్రస్, ఐడి కార్డులను అందించారని యూటిఎఫ్ మండల కార్యదర్శి బానోత్ మంగీలాల్ తెలిపారు. ఇటివలే మిత్రులు కలిసి పాఠశాలకు మైక్, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఈవో దుగ్గిరాల జయరాజు, దాతలు మను, తఅప్తేష్ షా,జయసుధలతో పాటు దానికి కృషి చేసిన మంగీలాల్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు కేవీ. కఅష్ణారావు, ఎటుకూరి నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు వేముల రాముర్తి, కేలోత్ సూర్యకుమార్, గడిపర్తి వీరభద్రరావు, భూక్యా రంజిత్ కుమార్, ఉపాధ్యాయులు బీ.బిక్కు, జీ. కిషన్, మురళి,కృష్ణవేణి, సీఆర్పీ పరమేష్, అంగన్వాడీ టీచర్ రాణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్** ఖమ్మం నగరం శాంతినగర్ 23 వ డీవిజన కార్పొరేటర్ షేక్ మక్బూల్ ఆధ్వర్యాన ఈరోజ ఉదయం జంగాల రాజేశ్వర్ రావు సేవ్ యవర్ లివర్ ఫౌండేషన్, సాయి రామ్ హాస్పిటల్ ఖమ్మం వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం జరిగింది ఈ శిబిరం లొ డాక్టర్ల జంగాల సునీల్ కుమార్ విజెష వర్ష్మవణి జనరల్ పిజిషియన్ సేవలు అందించినారు ఈ కార్యక్రమం లొ డైరక్టర్ గడ్డం సామ్యూల్ గెడ్డామ్ డీవిజన నాయకులు ఇలీయస్,కరిమూల,అజూ,జామల్ సలీం, ముజుబాయి ఝాన్సీ సృవంతి,శాంతి రాధాకృష్ణ, దాసరి శివ తదితరులు పాల్గొన్నరుశిబిరం లొ 107 మంది పేషెంట్ పరీక్షలు నిర్వహించి ఉచితం గా మందులు యిచ్చినారు.

## ఇందిరమ్మ ప్రభుత్వం... పేదల నేస్తం!

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**- పాలేరు రిజర్వాయర్‌లో చేప పిల్లల విడుదల**

**- రాబోయే రోజుల్లో రొయ్య పిల్లల పంపిణీకి మంత్రి భరోసా**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కూస ుమంచి మండలంలోని పాలేరు గ్రామ రిజర్వాయర్‌లో చేప పిల్లలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలుగా పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పాలన సాగిస్తోందని చెప్పారు. పేదల జీవనోపాధి కష్టాలపై దృష్టిపెట్టి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.మత్స్యకార సోదరుల అభ్యర్థన మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 101 మీడియం, మేజర్ రిజర్వాయర్లలో పెద్దసైజు రొయ్య పిల్లలను రాబోయే 15 రోజుల్లో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టుగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌లో ఇప్పటికే రెండు సార్లు చేప పిల్లల విడుదల చేసినట్లు గుర్తుచేశారు.ఆర్భాటాలకు కాకుండా, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమా నికే వినియోగించే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.తరువాత కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 90 మంది లబ్ధిదారులకు రూ.37 లక్షల 97 వేల 500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఖమ్మం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తహసిల్దార్ రవికుమార్, ఎంపిడీఓ, ప్రజా ప్రతినిధులు, మత్స్యకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం ఎంచుకుని అధిక ఉత్పత్తి సాధించండి

**-అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల డీన్ కె హేమంత్ కుమార్.**






**వైరారూరల్ (సూర్య న్యూస్):-** రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపిక ద్వారా అధిక ఉత్పత్తులు సాధిం చాలని అశ్వారా వుపేట వ్యవసాయ కళాశాల డీన్ కె హేమంత్ కుమార్ రైతులకు విజ్ఞప్తి చేశారు.గురువారం వైరా మండలం గొల్లపూడి గ్రామం లో కృషి విజ్ఞాన కేంద్రం,వైరా వ్యవసాయ శాఖ ఆద్వర్యం లో వరి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. వైరా డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణశ్రీ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తన ఎంపిక తో అధిక దిగుబడి సాధించ వచ్చని అన్నారు.గొల్లపూడి గ్రామం లో రైతులు సాగు చేసిన డబ్ల్యు జి ఎల్ 44 రకం వారిని వారు సందర్శించారు.ఈ రకం వరి ధాన్యం సాంబమసూరి రకాన్ని పోలి ఉంటుందని, 10,15 సెంటీమీటర్ల ఎత్తు అధికంగా ఉంటుందని వివరించారు. విత్తన మొక్క జొన్న సాగు చేసే రైతులు విత్తన కంపెనీ,లేదా ఆ కంపెనీ ఏజంట్ల తో పక్కాగా అగ్రిమెంట్ చేసుకుని మాత్రమే విత్తన కొని సాగుచేయాలని స్పష్టం చేశారు .అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల డీన్ కె హేమంత్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు నాణ్యమైన విత్తన ఎంపికతో అధిక దిగుబడి సాధించ వచ్చని అన్నారు. ఈ సమయం లో వరిని ఆశించిన అగ్గితెగులు,బ్యాక్టీరియా ల నివారణకు అవసరమైన మందులను సూచించారు. కార్యక్రమం రైతులు మేడూరి రామారావు,తాతా నాగేశ్వరరావు,ఎస్ కె సైదా ,కుంటముక్కల ఆనంద్, అమర్నేని రాఘవయ్య,తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 14 నవంబర్ 2025




## విద్యార్థినీ అలీషా మూగబోవడానికి కారణమెవరు..?

- నిర్దాక్షిణ్యంగా ఒక నిండు ప్రాణం బలి కావాల్సిందేనా..?
- ప్రభుత్వ పాఠశాలలో దారుణ సంఘటన
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం
- చిన్నారి అలీషా నాలుక తెగిపోయిన దౌర్భాగ్యం
- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతోన్న పాఠశాల యజమాన్యం

11లో

### ప్రజా సమస్యల పరిష్కారమే

# ప్రభుత్వ ధ్యేయం




- ఎమ్మెల్యే కోరం కనకయ్య
- రూ 65.70 లక్షల అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసిన ఎమ్మెల్యే

**ఇల్లందు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**

ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 7, 15, 16, 17,18, 22, 24 వార్డులోని పలు అభివృద్ధి పనులకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య గురువారం ఉదయం శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రోడ్లు, సైడ్ కాలువలు, విద్యుత్తు, మంచినీటి సౌకర్యాలను కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఇందులో భాగంగా ఇల్లందు పట్టణానికి రూ 65.70 లక్షల నిధులను మంజూరు చేశారని అన్నారు. ఈ



నిధులతో ఇల్లందు పట్టణంలోని వార్డుల్లో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.శానిటేషన్, మంచి నీటి సరఫరా విషయంలో అధికారులు తమ శ్రద్ధ తీసుకొని తీసుకొని పనిచేయాలని సూచించారు. శంకుస్థాపన చేసిన అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు దగ్గరుండి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో 4 వేల ఇందిరమ్మ ఇండ్లు పేదలకు ఇవ్వడం జరిగిందనీ,అదేవిధంగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా నియోజక వర్గంలో అనేక మంది కి ఆర్థిక సాయం చేసి వారి జీవితాల్లో వెలుగు నింపామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్, డి ఈ మురళి, ఆర్ ఐ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ భానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ జానీ పాషా, హరి హర క్షేత్రం పాలకవర్గ చైర్మన్ గందే సదానందం, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు కొండపల్లి



నాగేశ్వరరావు,కాంగ్రెస్ విభాగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం, మాజీ వార్డు కౌన్సిలర్ సుదర్శన్ కోరి, అంకె పాక నవీన్, వారా రవి, గిన్నారపు రజిత, అజాం,ఇల్లందు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డాని యల్, పులి సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి , భార్గవ్ ,బోళ్ళ సూర్యం, మండల రాము, జాఫర్, తదిత రులు పాల్గొన్నారు.

### 16న జరిగే జాబ్ మేళాను

# సద్వినియోగం చేసుకోండి

- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)**

సింగరేణి సంస్థ సౌజన్యంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సారధ్యంలో ఈ నెల 16న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. ఈ జాబ్ మేళాలో 65 కంపెనీలకు పైగా పాల్గొనున్నాయని, మూడువేలకు పైగా ఉద్యోగాల కల్పనా లక్ష్యంగా జాబ్ మేళా నిర్వస్తున్నట్లు తెలిపారు.సంస్థ ద్వారా విడుదలైన క్యూయర్ కోడ్ ద్వారా అప్పటివరకు మూడు వేలమంది నిరుద్యోగులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. కొత్తగూడెం క్లబ్బులో ఉదయం 9 గంటల



నుంచి 5గంటలవరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నారని, శిభిరంలో కూడా నమోదు ప్రక్రియ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

మిగతా 2లో



### మణుగూరును కమ్మేస్తున్న

# ప్లాస్టిక్ పొగ

- పట్టణంలో పెరుగుతున్న వాయు కాలుష్యం
- ప్లాస్టిక్ చెత్తను కాల్చుతున్న వైనం
- దుమ్ము..దూళితో రోగాల బారిన పడుతున్న జనం
- డంపింగ్ యార్డుగా ప్రధాన రహదారి

2లో

## 16న జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

శిభిరాన్ని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ప్రారంభిస్తారని, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సింగరేణి అధికారులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లాతోపాటు ఇతర జిల్లా నిరుద్యోగులకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. సిపిఐ, యువజన, విద్యార్థి, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు సాబీర్ పాషా తెలిపారు.



## ఇష్టారాజ్యంగా ఇసుక లారీలు

- వాహనాలకు దారివ్వని లారీలు
- ప్రమాదకరంగా ప్రధాన రహదారి
- పట్టించుకోని అధికారులు

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

ఎవరెన్ని చెప్పినా..ఎంతమంది అధికారులు హెచ్చరించినా ఇసుక లారీల తీరు మాత్రం మారడం లేదు. రహదారులు వారికొక్కరికే సొంతం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఏమాత్రం భయం లేకుండా రోడ్లన్నీ ఆక్రమిస్తున్నారు. అసలు మణుగూరు నుండి బయ్యారం వైపు వెళ్లాలంటే జనం జంకుతున్నారు. తిర్లాపురం వద్ద ఇసుక ర్యాంపునకు వెళ్లే లారీలు అసలు వాహనదారులకు దారి కూడా ఇవ్వడం లేదు. అసలు ప్రయాణం చేయాలంటే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ర్యాంపులకు వెళ్లే లారీలు దుమ్ము రేపుతున్నాయి. టిప్పర్లు, లారీలు వంటి భారీ వాహనాల మధ్య అంబులెన్స్ లు కూడా చిక్కుకున్న సంఘటనలు లేకపోలేదు.సంబంధిత శాఖల అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి లారీలను నియంత్రించి ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



## మణుగూరులో బీసీల ధర్మ పోరాట దీక్ష

**మణుగూరు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్‌లు చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బీసీల ధర్మ పోరాట దీక్షలలో భాగంగా మణుగూరులో బీసీల ధర్మ పోరాట దీక్షను చేపట్టారు.మణుగూరు అంబేద్కర్ సెంటర్ సమీపంలో నిర్వహించిన ఈ దీక్షలో పినపాక నియోజకవర్గ బీసీ జేఏసీ, బీసీ సంక్షేమ సంఘాలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, విద్యార్థి బీసీ సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా నాయకులు బుర్ర సోమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం రాజ్యాంగబద్ధమైన హక్కుఅని ఈ దేశంలో సమాన హక్కులు సాధించాలంటే బీసీల వాటా తప్పనిసరిగా పెరగాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశంపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. దీక్షకు మద్దతుగా అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, కుల సంఘ నాయకులు, సామాజిక సేవకులు పెద్ద సంఖ్యలో విచ్చేసి మద్దతు తెలిపారు.





# మణుగూరును కమ్మేస్తున్న ప్లాస్టిక్ పొగ

- పట్టణంలో పెరుగుతున్న వాయు కాలుష్యం
- ప్లాస్టిక్ చెత్తను కాల్చుతున్న వైనం
- దుమ్ము..దూళితో రోగాల బారిన పడుతున్న జనం
- డంపింగ్ యార్డుగా ప్రధాన రహదారి



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

ఇప్పటికే సింగరేణి ఉపరితల గనుల నుండి వచ్చే దుమ్ము,దూళితో పాటు బ్లాస్టింగ్ సమయంలో వచ్చే రసాయనాల వాసనలతో ఇబ్బందులు పడుతూ రోగాలబారిన పడుతున్న ప్రజలకు ఇటీవల ఇసుక లారీలతో వచ్చే దుమ్ముతో మరింత ఇబ్బందులు పడుతున్న ప్రజలను ప్లాస్టిక్ వ్యర్థాల పొగ మణుగూరు పట్టణాన్ని కమ్మేస్తోంది.మణుగూరులోని చెత్తను మున్సిపాలిటీ సిబ్బంది అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన డంపుయార్డులో వేయాల్సి ఉంది..కానీ అక్కడ డంప్ చేయకుండా సులువుగా ఉన్న మణుగూరు శివారులోనే డంపు చేస్తున్నారు.వర్షాకాలం పేరుతో ఇన్ని రోజులు డంపుయార్డుకు దారిలేదని ఇక్కడే డంపు చేస్తున్నారే కానీ ప్రజలు కంపుతో పడుతున్న బాధలను మాత్రం మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

### -డంపుయార్డుకు రోడ్డు లేదనే వంకతో రోడ్డు ప్రక్కనే డంపింగ్

డంపింగ్ యార్డు నిర్మించి ఏళ్ళు గడిచినా ఇంతవరకు సరైన రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసుకోవడంలో మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం ఇట్టే అర్థమవుతుంది. ప్రతీ ఏటా వర్షాకాలంలోనే డంపుయార్డుకు వెళ్లేందుకు రోడ్డు సరిగా లేదని గుర్తుకు రావడం అధికారుల తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కమీషనర్ ప్రసాద్ ను వివరణ కోరగా త్వరలో అన్నారం డంపు యార్డుకు రోడ్డు నిర్మిస్తామని చెత్తను డంపు యార్డులో డంపు చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.

## కిన్నెరసాని గురుకులంలో గిరిజన ఆహార ఉత్సవం

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**

గిరిజన గురుకుల పాఠశాల (బాయ్స్) కిన్నెరసాని నందు గురువారం జనజాతీయ గౌరవ దివస్ ఉత్సవాల్లో భాగంగా గిరిజన ఆహార ఉత్సవం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో గిరిజన కుటుంబాలు రోజువారీగా ఉపయోగించే వివిధ రకాల సాంప్రదాయ ఆహార పదార్థాలను ప్రదర్శించారు. వాటి పోషక విలువలు,సాంస్కృతిక ప్రాధాన్యం గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరణ ఇచ్చారు. ప్రిన్సిపాల్ ఎస్.శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు గిరిజన సాంప్రదాయాల పరిరక్షణకు, విద్యార్థుల్లో సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించడానికి దోహదపడతాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## జమియత్ -ఎ -ఉలమా వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**

ఇల్లందు జమీయత్ –ఏ –ఉలమా ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అయితా ఫంక్షన్ నందు ఉచిత హాల్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఇల్లందు పట్టణ పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇనాయతుల రషిది, హౌస్ భాయ్ కోరారు.ఇండోకేర్ హాస్పిటల్ ఖమ్మం వారిచే నిర్వహించనున్న ఉచిత వైద్యశిబిరంలో డా॥ ఫయ్యాజ్ షేక్, ఎండి టెస్ట్ ఫిజిషియన్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ శిబిరంలో దీర్ఘకాలిక దగ్గు, అలెర్జీ,అస్తమా క్షయ(టీ.బి.), గురక, న్యూమోనయా,ఫ్లూరల్ ఎఫ్యూషన్, సైనసైటీస్,ఛాతినొప్పి, షుగర్ (డయాబెటిస్) నిద్ర సమస్యలు,ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్ష గుండె పరీక్ష (ఈసీజీ), 2డి ఎకో పరీక్ష లను డాక్టర్ సయ్యద్ జియా హుస్సేన్ ఎండి, డి ఎం కార్డియాలజీ, జాగృత్ హాస్పిటల్ రి వెంకటేశ్వర హాస్పిటల్ వారిచే గుండెకు సంబంధించిన అన్నీ సమస్యలు చూస్తారని తెలిపారు.ఆదివారం జరిగే వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ముఫ్తీ ఇలియాస్ కాష్ మీ, ముఫ్తీ అమానా తుల్లా, మాల్వి సర్వర్, ఆఫీస్ అఖిల్, ఆఫీస్ ఇబ్రహీం, యాకుబఆలం, అబ్రార్, అబ్దుల్ రెహమాన్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# సిఆర్టిలను, డైలీ వేజెస్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలి

- టైం స్కేల్ మంజూరు చేయాలి
- టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు




**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆళ్ళపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై తీసుకున్న మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా గురువారం మొదటి దశ పోరాట కార్యక్రమంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల మర్కోడులో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమఉన్నత పాఠశాల అనంతోగు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిఆర్టిలు డైలీ వేజెస్ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఫ్లెక్సీ,కరపత్రాలు, ప్లకార్డులు చేత పట్టుకొని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు మండల ప్రధాన కార్యదర్శి ఈసం ముత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ యాజమాన్యంలో కూడా పండిట్, పీఈటి పోస్టులు లేవని, అన్ని యాజమాన్యాలలోని పండిట్స్, పిఈటి పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇచ్చారన్నారు.గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో మాత్రమే పండిట్, పిఈటి పోస్టులు కొనసాగుతున్నాయని వెంటనే వాటిని అప్ గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 25 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖలో సిఆర్టిలు వెట్టిచాకిరికి గురవుతూ వారి జీవితాన్ని గిరిజన సంక్షేమ శాఖకు అంకితం చేసి పనిచేస్తున్నారని, వారి సర్వీస్ ను వెంటనే రెగ్యులరైజ్ చేసి మినిమం టైం స్కేల్ ఇవ్వాలన్నారు. 30 సంవత్సరాలుగా డైలీ వేజెస్ వర్కర్లు చాలీచాలని వేతనంతో పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి వేతనాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నదని, అటువంటి ప్రయత్నాలను విరమించుకొని వారి సర్వీసును రెగ్యులరైజ్ చేసి వారికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలన్నారు. విద్యాశాఖలో మాదిరిగానే గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు పదోన్నతులు చేపట్టాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు పాటర్న్ ప్రకారం రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని, అన్ని వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేసి పదవ తరగతి వరకు ఉన్నతీకరించాలని, అన్ని ఆశ్రమ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా,సెక్షన్ల ఆధారంగా పోస్టులను మంజూరు చేయాలని కోరారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని, 317 జీవో అప్పీల్స్ అన్నింటినిపరిశీలించి, పరిష్కరించి వారికి న్యాయం చేయాలని, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు కామన్ సర్వీస్ రూల్స్ ను రూపొందించి గ్రేడ్ వన్ హెచ్డబ్ల్యుఓ ,ఎటిడిఓ, డిటిడిఓ, డిడిలుగా ప్రమోషన్లలో అవకాశం కల్పించాలన్నారు. అన్ని జిల్లాలలో ఒకే విధమైన పరిపాలన, పర్యవేక్షణ, అకాడమిక్ విధానం అమలు చేయాలని, గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలకు,ఆశ్రమ ఉన్నత పాఠశాలకు సర్వీస్ పర్సన్లను నియమించాలని, అన్ని ఆశ్రమ పాఠశాలలకు ప్రత్యేక హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల వలె అన్ని ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు అన్ని రకాల గ్రాంట్లు మంజూరు చేయాలన్నారు. సిఆర్టిలకు, డైలీ వేజెస్ వర్కర్లకు ప్రతినెల ఒకటవ తేదీనే జీతాలు చెల్లించాలని, డైట్ బిల్లులు ఏ నెలకానెల విడుదల చేయాలని, గురుకులాల మాదిరిగానే తక్షణ అవసరాలకు ఖర్చు చేసుకొనుటకు కొంత రివాల్వింగ్ ఫండ్ ను ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలన్నారు. నాన్ బోర్డర్స్ విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్ పుస్తకాలు ఇవ్వాలని, అన్ని ఆశ్రమ పాఠశాలలకు వర్క్ లోడ్ ప్రకారం క్లాస్ ఫోర్త్ ఉద్యోగాలను మంజూరు చేయాలని, ప్రత్యేక టిఆర్టిని నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బానోత్ భోజ్యా, ప్రధానోపాధ్యాయులు చీమల భద్రమ్మ, ఉపాధ్యాయులు కొమరం వసంత, రావు, లక్ష్మయ్య, బాలకృష్ణ, రవికుమార్ రవీందర్, సోమేశ్ ,సాంబశివరావు నాగమణి, మమత, రాణి, లీలావతి, భద్రమ్మ, రాంబాబు, వినోద, రాంబాయి, అనుజ్ఞ, జ్యోతి సమ్మక్క, సుజాత స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- సిపిఐ డిమాండ్



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**
మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఐ గుండాల మండల నాయకులు ఎస్కే సాహెబ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుండాల మండలంలో అధిక శాతం రైతులు వర్షాధార పంటలైన మొక్కజొన్న, వరి మీద ఆధారపడ జీవిస్తున్నారని తెలిపారు. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాల కారణంగా కొంతమంది రైతులు భారీ నష్టాన్ని చవి చూశారని తెలిపారు. రైతుల కష్టానికి పూర్తి స్థాయిలో న్యాయం జరగాలంటే ప్రతి పంచాయతీ కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి పండిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు.



## కాంగ్రెస్ వీడి తమ సొంత పార్టీ సిపిఐ గూటికి హరీష్

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా ఆధ్వర్యంలో శ్రీరామ్ హరీష్ కాంగ్రెస్ పార్టీని వీడి తమ సొంత గూటికి జిల్లా కార్యవర్గ సభ్యులు మైస ఎంపీపీ రేసు ఎల్లయ్య, మం డల కార్యదర్శి కొమరం హనుమంతరావు కండువా కప్పి సిపిఐ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రేసు సురేందర్, గుంతోజు శివ, పాల్గొన్నారు.





# కోతుల బెడదతో భయాందోళనలో పేట ప్రజలు

- మున్సిపల్ కార్యాలయం చుట్టూ భయానక దృశ్యం
- పిల్లల ప్రాణాలకు ముప్పు

**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య( మేజర్ న్యూస్)**
అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో కోతుల బెడద రోజురోజుకీ పెరుగుతోంది. పట్టణంలోని పలు కాలనీల్లో, వీధుల్లో గుంపులుగా తిరుగుతున్న కోతులు ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. గతంలో పలువురిపై దాడి చేసి గాయపరిచిన ఘటనలు చోటుచేసుకోగా, ఇటీవలి రోజుల్లో మళ్లీ ఇళ్లలోకి చొరబడి వస్తువులు పగలగొట్టడం, ఆహారం కోసం దాడులు చేయడం జరుగుతోంది.పెద్దలు, చిన్న పిల్లలు వీటిని చూసి వణికిపోతున్నారు.

**-మున్సిపల్ భవనం చుట్టూ భయానకపరిస్థితి :**
అశ్వారావుపేట నడిబొడ్డులో ఉన్న మున్సిపల్ కార్యాలయం, గెస్ట్ హౌస్ పరిసరాల్లో ఈ కోతుల బెడద మరింత తీవ్రంగా మారింది. పక్కనే రెండు అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి, వాటిలో 50 మందికి పైగా చిన్నపిల్లలు ప్రతిరోజూ వస్తుంటారు. అదనంగా సమీపంలోనే ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో దాదాపు 600 మంది విద్యార్థులు చదువుతున్నారు. ట్యూషన్ పాయింట్లు కూడా ఎక్కువగా ఉండటంతో ఈ ప్రాంతం ఎప్పుడూ పిల్లలతో కిక్కిరిసిపోతుంది. ఈ పరిస్థితుల్లో కోతులు ఎప్పుడైనా దాడి చేసే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు భయపడుతున్నారు. మున్సిపల్ భవనం చుట్టుపక్కల కోతులు గుంపులుగా తిరుగుతుండటాన్ని ప్రజలు చూపించి, చర్యలు తీసుకోవాల్సిన కార్యాలయం ఎదుటే ఇంత భయానక దృశ్యం ఉంటే, పట్టణంలోని ప్రజల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ సిబ్బందికి ఇది కనిపించడం లేదా? అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కనిపిస్తున్న సమస్య.. కానీ చర్య లేదు :**
ప్రజల భయం పెరుగుతుండగానే, అధికారులు మాత్రం నిశ్శబ్దంగా ఉన్నారు. మున్సిపల్, అటవీ శాఖ అధికారులు ఈ సమస్యను గుర్తించినట్టే కనిపించకపోవడం ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. రోజురోజుకీ కోతుల సంఖ్య పెరుగుతున్నా, వాటిని పట్టి అటవీ ప్రాంతాలకు తరలించే చర్యలు మాత్రం కనిపించడం లేదు.

**ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? :**
ప్రజలు అడుగుతున్న ప్రశ్న స్పష్టంగా ఉంది.






ప్రమాదం జరిగే వరకు ఎదురు చూడాలా? పిల్లల ప్రాణాలు పోయాకే చర్యలు తీసుకుంటారా? అని. తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ, పిల్లలు బయటకు రావడానికే భయపడుతున్నారు అంటున్నారు.

**-ఇప్పటికైనా అధికారులు మేలుకోవాలి :**
ప్రజలు అధికారులను తప్పుపట్టడం కాదు, సమస్య పరిష్కారం కావాలని కోరుతున్నారు. మున్సిపల్, అటవీ శాఖలు స్వయంగా ముందుకు వచ్చి కోతులను పట్టించి అటవీ ప్రాంతాలకు తరలించే చర్యలు వెంటనే ప్రారంభించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. చూసి చూడనట్టు కాకుండా ఇప్పటికైనా మేల్కొని చర్యలు తీసుకోవాలని ప్రజలు హెచ్చరిస్తున్నారు.



## తాసిల్దార్ ట్రైనింగ్‌లో భాగంగా
# ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ

- పలు అంశాల పై వివరించిన తాసిల్దార్ దార ప్రసాద్

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
తాసిల్దార్ ట్రైనింగ్ లో భాగంగా ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ పాల్వంచ పట్టణ తాసిల్దార్ కార్యాలయం కు గురువారం రావడం జరిగింది. పాల్వంచ తాసిల్దార్ దారా ప్రసాద్ పూల బొకేతో ఆయనను ఆహ్వానించారు . అనంతరం సౌరబ్ శర్మ మాట్లాడుతూ తాసిల్దార్ ట్రైనింగ్ లో భాగంగా తాను ప్రతిరోజు తహసిల్దార్ కార్యాలయం కు వచ్చి పలు అంశాలపై అడిగి తెలుసు కుంటానని, మీ విధులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తన ట్రైనింగ్ ను పూర్తి చేసుకుంటాను తెలిపారు. సౌరబ్ శర్మ ఐఏఎస్ కు వోల్టా, అసైన్మెంట్ ల్యాండ్, ఎంకరోచ్మెంట్ , ఎల్ టి ఆర్ చట్టం పై క్షుణ్ణంగా వివరించే సమయంలో ఎక్స్చేంజ్ ఆఫీస్ నుండి బైండ్ ఓవర్ కేస్ రవ్వడం ట్రైని కలెక్టర్ కు నేరుగా అనుభవం అయిందని తాసిల్దార్ దారా ప్రసాద్ భావించారు.

# వివాహిత ఆత్మహత్యయత్నం

**అశ్వారావుపేట టౌన్ సూర్య మేజర్ న్యూస్)**
మండలపరిధిలోని తన్నీరు వాసవి గుమ్మడి వల్లి గ్రామానికి చెందిన వివాహిత గురువారం ఆత్మహత్యయత్నానికి ప్రయతించింది . వివరాల్లోకి వెళ్తే తన్నీరు వాసవిఅనే మహిళ కు అశ్వారావుపేట మండలం గుమ్మడి వల్లి గ్రామానికి చెందిన తన్నీరు మాధవరావు తొ తొమ్మిది సంవత్సరాల క్రితం ఇద్దరికీ పెళ్ళి జరిగింది. పెళ్ళి జరిగిన దగ్గర నుండి ఎపుడు మాధవరావు తన భార్య ని అనుమానించి గొడవ పడి వేదిస్తూనే ఉండేవాడు. ఇద్దరికీ తరుచు గొడవ లు జరుగుతూనే ఉండేవాడు. కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు ద్వారా నచ్చజెప్పి ఇద్దరినీ కలిపేవారు. కొన్ని రోజులు బాగానే వున్న మళ్ళీ తన భార్య ని వేధించేవాడు. ఈ క్రమం లో మరల గొడవ పడి గ్రామ పెద్దలు సమక్షంలో కూడా న్యాయం జరగకపోయే సరికి వాసవి కుటుంబ సభ్యులు అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించారు. అక్కడ కూడా న్యాయం జరగకపోయే సరికి వాసవి పోలీస్ స్టేషన్ లో నిద్ర మాత్రలు మింగింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అశ్వారావుపేట లో ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స చేయించి మెరుగైన వైదం కోసం ఏలూరు కి తీసుకువెళ్లారు.

# ఈత పోటీల్లో కొత్తగూడెం విద్యార్థుల ప్రతిభ...

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**
రాష్ట్ర రాజధాని హైదరాబాద్ జియాన్ స్విమ్మింగ్ పూల్ లో గురువారం 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో అండర్ 17 విభాగంలో కొత్తగూడెంకు చెందిన నవభారత్ స్కూల్



విద్యార్థి బండారు శ్రీ నాగ చైతన్య, కొత్తగూడెం కు చెందిన ఖమ్మం న్యూ విజన్ జూనియర్ కాలేజీ విద్యార్థి కొట్టే సాయి శ్రీ వాత్సవ్ లు అత్యంత ప్రతిభ కనబరిచారు. శ్రీ నాగచైతన్య 100 మీటర్ల బటర్ఫ్లై, 200 మీటర్ల ఇండివిడ్యువల్ మెడ్లే విభాగాల్లో కాంస్య పతకాలు సాధించగా, కొట్టే సాయి శ్రీ వాత్సవ్ 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ విభాగంలో కాంస్య పథకం సాధించారు. వీరిని స్విమ్మింగ్ కోచ్ లు హనుమంత రాజు,శామ్యూల్,సామంత్, రాంబాబు, సంధ్య లు ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రజాభీష్టం మేరకు వన దుర్గంబిక సమేత
# వన లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ

- ఏకగ్రీవంగా ఆలయ కమిటీ ఎన్నిక
- చైర్మన్ గా గడ్డం వెంకటేశ్వరరావు వైస్ చైర్మన్ గా కూన చిన్నారావు



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**
మండలపరిధిలోని వేదాంతపురం గ్రామంలో వనంలో ఏం చేసి ఉన్న వన దుర్గంబిక సమేత వన లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ గా గడ్డం వెంకటేశ్వరరావు వైస్ చైర్మన్ గా కూన చిన్నారావు కోశాధికారిగా దాది సోమరాజు. కార్యవర్గ సభ్యులుగా దాది వెంకటేశ్వరరావు, సంగీత సత్యనారాయణ, ఉప్పాడ హరి బ్రహ్మానందం, కూనదుర్గారావు, నడదీ లక్ష్మయ్య, గడ్డం రాముడు, పసుపులేటి నాగమణి, యలవర్తి శిరీష, దాది లక్ష్మి, కొయ్యల కమల, పైడిమంగ, దాది రాజేశ్వరి, గడ్డం వీరలక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గడ్డం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేదాంతపురం గ్రామంలో పురాతన కాలం నుంచి ఏంచేసి వున్న శ్రీ వన దుర్గ అంబికా సమేత వన లింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడి కమిటీ ఆధ్వర్యంలో ప్రజల సహకారంతో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దకాపు





తోట వెంకటస్వామి, మాజీ సర్పంచ్ సోమని శివ శంకర ప్రసాద్, పైడి లవర్ రాజు, ప్రజలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు,

# ధాన్యం వద్దే ఎగుమతి..





- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..

**అన్నపురెడ్డిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**
రవాణాకు అనుగుణంగా ఉండి లారీ కి సరిపడా ధాన్యం ఉంటే అక్కడే కాటా వేసి మిల్లర్లకు ఎగుమతి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సూచించారు. మండల పరిధిలోని కట్టుగూడెం, రాజాపురం గ్రామాల్లో ఇందిరా క్రాంతి పథకం, గుంపెన సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తుందని, రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు సన్న వడ్లకు బోనస్ అందిస్తుందని, రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం అందించడంలో రైతులు భాగస్వాములై, సన్న రకం ధాన్యాన్ని పండించి ప్రభుత్వ సంక్షేమ పథకం అమలకు కృషి చేస్తున్నారన్నారు. రైతుల పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ప్రభుత్వం సూచించిన విధంగా నియమ నిబంధనలు పాటించాలని కోరారు.కొనుగోలు కేంద్రాల వద్ద టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, తహశీల్దార్ గంటా ప్రతాప్, ఐకెపి ఎపిఎం నాగేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి అనూష,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు,ఆత్మ కమిటీ సభ్యులు దుబ్బాకుల రాము,సొసైటీ సీఈఓ శ్రీనివాసరావు, సొసైటీ సభ్యులు పోట్రు వెంకటేశ్వరరావు,వెంకట రామయ్య, మాజీ వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరిఫా అండ్ రోషిని ఆశ్రమంలో ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)**
అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా మంచి కంటి నగర్ లో గలఆరిఫా అండ్ రోషిని రీమా, వృద్ధాశ్రమంలో వయోవృద్ధుల దినోత్సవం ఆశ్రమ నిర్వాహకురాలు షహనాజ్ బేగం, మెహర్ రాజ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆశ్రమంలో వృద్ధులచే ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వృద్ధులు ఎంతో




ఉత్సాహంగా పాల్గొన్నారు. బాల్యంలోకి వెళ్ళినంత సంతోషం కలిగినదని సంతోషాన్ని వ్యక్తం చేసారు.ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వృద్ధుల మధ్యన భేదాభిప్రాయాలు లేకుండా స్నేహ భావం కలుగుతుందని ఆశ్రమ నిర్వాహకురాలు షైనాజ్ బేగం అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆరిఫా అండ్ రోషిని వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షహనాజ్ బేగం. మెహరాజ్ పాల్గొన్నారు.

# విద్యార్థినీ అలీషా మూగబోవడానికి కారణమెవరు...?

- విద్యార్థినీ అలీషా మూగబోవడానికి కారణమెవరు...?
- నిర్దాక్షిణ్యంగా ఒక నిండు ప్రాణం బలి కావాల్సిందేనా..?
- ప్రభుత్వ పాఠశాలలో దారుణ సంఘటన
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం
- చిన్నారి అలీషా నాలుక తెగిపోయిన దౌర్భాగ్యం
- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతోన్న పాఠశాల యజమాన్యం

**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)**

విద్యార్థులు తమ ఆశయాలను సాధించేంత వరకు ఉపాధ్యాయులను స్ఫూర్తిదాయకంగా తీసుకునే వారు..అలాంటి ఉపాధ్యాయుల వల్లే భావి పౌరుల భవిష్యత్ అంధకారంలోకి నెట్టి వేయబడుతోందనడానికి ఇదొక ఉదాహరణ అని చెప్పవచ్చు. అంతే కాదండోయ్ పసి మొగ్గల్లాంటి వారి జీవితాలే వాడిపోవాల్సి వస్తోందంటే... సర్వ నాశనమవుతున్నాయని చెప్పాలి. ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా ఒక పసిపిల్ల ఏకంగా మూగబోయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అలీషా తల్లి తెలిపిన వివరాల ప్రకారం...భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని కళ్యాణపురం మండల పరిషత్ పాఠశాలలో చిన్నారి ముహమ్మద్ అలీషా (7) రెండవ తరగతి చదువుతోంది. తరచూ కుటుంబ కలహాలు జరగడంతో దాంపత్య జీవితం ఛిన్నా భిన్నమైంది. ఫలితంగా తల్లికి ఎటువంటి ఆర్థిక సహకారం లేకపోవడంతో, చిన్నప్పటి నుండి పిన్ని సంరక్షణ చూసుకుంటూ తాతయ్య, పిన్ని ఇంటి దగ్గర ఉంటూనే పాఠశాలకు వెళ్తుండేది, యధావిధిగా గత శుక్రవారం ఉదయం పాఠశాలకు వెళ్లిన అలీషా 11 గంటల సమయంలో ఆమెకు నాలిక అంగుళం మందం తెగిపోయి రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతోందన్న సమాచారాన్ని విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయురాలు గోప్యంగా ఉంచి రక్తస్రావం జరిగినప్పటికీ చిన్నారిని భయభ్రాంతులకు గురిచేసి సాయంత్రం వరకు పాఠశాలలోనే ఉంచి చికిత్స లేకుండా ఇంటికి పంపించారు. సాయంత్రం ఇంటికి రాగానే అలీషా సోఫాలో పడిపోగా తన తాత గుర్తించి ఆమె దుస్తులకు ఉన్న రక్తపు మరకలను చూసి భయభ్రాంతులకు గురయ్యారు. కొంతసేపటి తర్వాత స్పృహలోకి వచ్చిన ఆమెను ఏమీ జరిగిందని అడగగా, మాట్లాడలేని స్థితిలో ఉన్న ఆమె గురించి ఆమె ఆలనా పాలన చూసుకునే పిన్నికి సమాచారం అందజేశారు. సమీపంలో ఉన్న మణుగూరులో ప్రైవేట్ ఆసుపత్రితో పాటు ఇతర ఏ హాస్పిటల్ కి తీసుకువెళ్లగా డాక్టర్లు మేజర్ సమస్య అని, చిన్నారికి ఇలాంటి చికిత్స చేయడానికి ఏ వైద్యుడు సహకరించకుండా చేతులెత్తేశారు. అసలే తమ పసి ప్రాణానికి ఏమైపోతుందన్న భయాందోళనలో కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఒక ప్రైవేట్ డాక్టర్ని బ్రతిమలాడి వారు చికిత్స చేయించారు.

### -నాలుక తెగడానికి... పర్యవేక్షణ లోపమే కారణమా...?

ప్రభుత్వ పాఠశాలలో పర్యవేక్షణ లోపం ఉండటంతో ఈ సంఘటన జరిగిందని అలీషా తల్లి, కుటుంబ సభ్యులు వాపోయారు. తన కూతురికి జరగ రానిది జరిగి... ప్రాణాన్ని కోల్పోవాల్సి వస్తే బాధ్యత ఎవరు తీసుకుంటారని తల్లి కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. ఈ నెల 7వ తేదీన ఉదయం 11 గంటలకు చిన్నారి అలీషా నాలుక తెగిపోయిన సంఘటన చోటు చేసుకుంటే సాయంత్రం వరకు ప్రాథమిక చికిత్స ఎందుకు చేయలేదని... కనీసం అలీషా తల్లికైనా తెలియచేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ఏమైనా కొట్టారా.... లేక ఆడుతూ కింద పడిపోయిందా... లేక తోటి విద్యార్థుల గొడవ పడ్డారా... ఏ కారణంతో ఇంత పెద్ద సంఘటన చోటు చేసుకుందని పలు అనుమానాలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒక వేళ ఉపాధ్యాయులు లేక సిబ్బంది పిల్ల లకు ఇలా జరిగి ఉంటే ఎంత వేగంగా స్పందించే వారు. కానీ ఒక నిరుపేద కుటుంబం పిల్లకు ఇలా జరిగితే చికిత్స జరిపించకపోగా కనీసం కుటుంబ సభ్యులకు తెలిపిన బాగుండేదని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ఈ విషయంపై నిర్ధారణ జరిపి పాఠశాల సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలీషా తల్లి భద్రాచలం సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు.

### -ఎంఈఓ నిర్లక్ష్యంగా సమాధానం

ఈ విషయంపై సోమవారం మండల విద్యాశాఖ అధికారిని వివరణ అడగగా మా దృష్టికి రాలేదని... ఆ పాఠశాల హెడ్మాస్టర్ కూడా సంబంధిత ఉపాధ్యాయురాలు సమాచారం ఇవ్వలేదని ఆయన నిర్లక్ష్యంగా పట్టి పట్టనట్టుగా సమాధానం ఇచ్చారు. సబ్ కలెక్టర్ ఈ విషయంపై వివరణ కోరగా పాఠశాలలో ఉన్న విద్యార్థులు వివరణ తీసుకున్నామని వ్యంగ్యంగా బదులివ్వడం బాధాకరమైన విషయం. ఏడు సంవత్సరాల పసి పిల్ల అలీషా నాలుక ఒక అంగుళం మందం తెగిపోయి మాటలు రాక మూగబోయినా స్పందించని సమాజంలో బతుకుతున్నామని స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇంత దారుణ సంఘటన జరిగి... నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత విద్యాశాఖ అధికారి, పాఠశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకొని మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అలా అని, తన కూతుర్ని తగిన చికిత్సలు జరిపించి మాట్లాడేలా చేసి మానవత్వం ఇంకా మిగిలి ఉందని నిరూపించుకోవాల్సిన ఆవశ్యకత, అవసరం ఎంతైనా ఉందని జిల్లా ఉన్నతాధికారులను, స్థానికులు అభ్యర్థిస్తున్నారు.







## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలసిన కొత్వాల

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు పాల్వంచకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కల్లూరు మండలం పరిధి నారాయణపురం గ్రామంలోని పొంగులేటి స్వగృహంలో ఆయనను కలసి ఇందిరమ్మ గృహాల నిర్మాణాలపై,జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు,కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, వై. వెంకటేశ్వరరావు,ఉండేటి శాంతి వర్ధన్,సామా వెంకట రెడ్డి,డిష్ నాగేశ్వరరావు,అజ్మీర జగదీష్, బావ్ సింగ్,చిట్యాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## అశ్వరావుపేట అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాం

- సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యత పెంచడానికి బడ్జెట్ పెంచాం
- నాణ్యత పరిమాణాలు పెరగటం వల్లే పనుల్లో జాప్యం
- విద్య వైద్యం పై కూడా దృష్టి సారిస్తున్నాం
- అశ్వరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సుడిగాలి పర్యటన

**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**

అశ్వారావుపేట మున్సిపాలిటీ మరియు మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించారు. వినాయ క పుర ం, వేద ంత పుర ం గ్రామాలలో కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించారు. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ గృహం కట్టించడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమన్నారు. పేదల ఆత్మగౌరవాన్ని పెంచే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు.అశ్వారావుపేట క్యాంపు కార్యాలయంలో అశ్వారావుపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు రూ 5,21,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సేవలోను, అభిరుదిలోను రాజకీయాలు సబ్బాబు కాదు రాజకీయాలు పదవికి కాదు, సేవకే," అని పేర్కొంటూ, ప్రజల కష్టాల్లో తాను ఎప్పుడూ అండగా ఉంటానని, తన తలుపు ఎప్పుడూ తెరిచే ఉంటుందని స్పష్టం చేశారు.అశ్వారావుపేట మండల కేంద్రంలోని మినీ స్టేడియం మరియు రోడ్ల విస్తరణ పనులను పరిశీలించారు. యువత క్రీడల్లో ముందుకు రావడానికి స్టేడియం, ట్రాఫిక్ సమస్యల తగ్గింపు కోసం రోడ్ల విస్తరణను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా మండల్ హెడ్ క్వార్టర్ అయిన అశ్వరావుపేట సెంట్రల్ లైటింగ్ నిమిత్తం పనులు జరుగుతున్నాయో మండల హెడ్ క్వార్టర్ ని అద్భుతంగా చేసే కోణంలో భాగంగా గతంలో వచ్చినటువంటి ఫండ్ గతంలో ఉన్న రూపకల్పనలో కూడా కొత్తగా కట్టుదిట్టంగా వేరే కోణంలో చేయాలనే ఆలోచనతో పనిలో కొంత జాప్యం జరుగుతుందన్నారు. ఇప్పటికి రూ 10 కోట్ల శాంక్షన్ తేవడం జరిగిందన్నారు..పనులు కూడా జరుగుతున్నాయని, ఒక వారం రోజుల లోపల ప్రణాళిక బద్ధ పనులు స్టార్ట్ చేశామని తెలిపారు. డిసెంబర్ మొదటి తారీకు నుండి మొదటి వారంలో ప్రజా పాలన కార్యక్రమంలో ఏం చేస్తాం ఏం చేసాం అనేది చెబుతామన్నారు. అదేవిధంగా విద్య, వైద్యం మీద కూడా దృష్టి సారిస్తున్నామని ఆయన తెలియజేశారు.





## సింగరేణి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ జాక్ ఆధ్వర్యంలో

# అట్టహాసంగా లైజాన్ సెల్ మొదటి వార్షికోత్సవం

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**

సింగరేణి సంస్థలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల రిజర్వేషన్ల పరిరక్షణతోపాటు వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం ఏర్పడిన ప్రత్యేక లైజాన్ సెల్ మొదటి వార్షికోత్సవం బుధ వారం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగిందని సింగరేణి ఉద్యోగుల ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ భూక్యా నాగేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా లైజాన్ సెల్ కమిటీ నాయకులతో కలిసి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనని వాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, కార్మికనేత భూక్యా నాగేశ్వరరావు మాట్లాడుతూ లైజాన్ సెల్ ఏర్పా టు చేయాలనే డిమాండ్తో తనతో పాటుగా సహచర నాయకులైన నేషనల్ కమిషన్ అనంతనాయక్, హుస్సేన్ నాయక్, స్టేట్ కమిషన్ చైర్మన్ వెంకటయ్య, ఎస్సీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆంథోని నాగేశ్వరరావు వారిబృందం, అలాగే ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు పంతులు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్లతో కూడిన బృందం అనేకసార్లు పోరాటాలు, వినతిపత్రాలు సమర్పించడం ద్వారా లైజాన్ సెల్ ఏర్పాటు కొరకు నిరంతర కృషిచేశామని తెలియజేశారు. దీనిఫలితంగా 2024 డిసెంబర్ 12వ తేదీన అధికారికంగా ఎస్సీ, ఎస్టీ లైజాన్ సెల్ ఏర్పాటు చేయబడిందనీ ఈలైజాన్ సెల్ ఏర్పడి నేటితో ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా మొదటి వార్షికోత్సవ వేడుకలను ఎంతోఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తమ లైజాన్ సెల్ అసోసియేషన్ నిరంతరం కృషిచేస్తుందని స్పష్టం చేశారు. హరిజన, గిరిజన ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ ఐక్యంగా ముందుకుసాగాలని తమహక్కుల సాధనలో యాజమాన్యంతో చర్చించి సమస్యల పరిష్కారానికి నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మికనేత భూక్యా నాగేశ్వరరావు పేర్కొన్నారు. అనంతరం లైజాన్ సెల్ ను మొదటిసారిగా సందర్శించిన ఈఅండ్ఎం డైరెక్టర్ తిరుమలరావు, కార్పొరేట్ లైజాన్ అధికారిణిగా ఇటీవలే నియమితులైన మాలతిలను ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఅండ్ఎం డైరెక్టర్ తిరుమలరావు, ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్ జీఎం సైదులు, సివిల్ జీఎం వెంకటేశ్వర్లు, ఏజీఎం పర్సనల్ అజయ్, లైజాన్ సెల్ ఇన్చార్జ్ శ్రావణ్, కార్పొరేట్, కొత్తగూడెం ఏరియాల లైజాన్ ఆఫీసర్లు మాలతి, చంద్రశేఖర్, రికగ్నైజ్డ్ యూనియన్, రిప్రెజెంటేషన్ యూనియన్ నాయకులు వంగ వెంకట్, త్యాగరాజన్, పీతాంబరం, ఎస్సీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆంథోని నాగేశ్వరరావు, ఎస్టీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ భాస్కరరావు, సెంట్రల్ కమిటీసభ్యులు రాంసింగ్, కొత్తగూడెం ఏరియా ప్రెసిడెంట్ శ్రీనివాస్, లింగ, వీరన్న, అనిల్, సర్వన్, రాము, రామారావు, గిరిజన, హరిజన ఉద్యోగులు పాల్గొన్నారు.

# గుడిపాడు పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో గల పీహెచ్సీని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యాధికారి తుకారం రాథోడ్, డాక్టర్ ప్రసాద్ లు గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాక్సినేషన్ గదిని, ల్యాబ్, రికార్డులను పరిశీలించారు. అనంతరం మలేరియా, డెంగ్యూ టెస్టులపై పలు సూచనలు చేశారు. అదేవిధంగా హాస్పిటల్ కి వచ్చిన పేషంట్లతో మాట్లాడారు. వైద్య సిబ్బంది హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిపాడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.హరీష్, పి హెచ్ ఎం కే.నాగమణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# కస్టమర్ల మరింత చేరువలో హుండై

- మణుగూరులో న్యూ మోడల్ కార్ లాంచ్
- ప్రారంభించిన వైద్యులు శశిధర్, రామకృష్ణ



**మణుగూరు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

హుండై కార్ల సంస్థ ఇటీవల మరో మోడల్ ను ప్రవేశపెట్టింది.సెకండ్ జనరేషన్ వెన్యూ మోడల్ ను మణుగూరులోని భారత్ హుండై షోరూంలో స్థానిక వైద్యులు శశిధర్, రామకృష్ణలు ప్రారంభించారు.ప్రారంభ ఎక్స్ షోరూం ధర రూ,7,89,900 లు కాగా టాప్ మోడల్ ధర రూ,14,56,200 లు అని షోరూం మేనేజర్ కొండ్రు అశోక్ తెలిపారు.ఈ సందర్భంగా కస్టమర్లకు న్యూ మోడల్ కార్ యొక్క ఫీచర్స్ ను వెంకటేష్,క్రాంతి వివరించారు.

# అపరిశుభ్రంగా హరిజనవాడ గ్రామం

- ఇటీవల కాలంలో కార్పొరేషన్ లో విలీనమైన సుజాతనగర్
- గ్రామపంచాయతీలుగా ఉన్నప్పుడే సుజాతనగర్ శుభ్రత పరిశుభ్రంగా ఉంది
- హరిజనవాడ పై చిన్నచూపు చూస్తున్న అధికారులు
- పారిశుధ్యంలో లోపాలు, గ్రామంలో ఎక్కడ చెత్త అక్కడే
- హరిజనవాడ గ్రామం కార్పొరేషన్ లో ఉందనే విషయం మరిచిపోయిన అధికారులు
- తక్షణమే హరిజనవాడలో పారిశుధ్య పనులు మొదలుపెట్టాలి
- గ్రామస్తుల డిమాండ్





**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం లో గల హరిజనవాడ లో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించింది. సుజాతనగర్ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడే తమ హరిజనవాడ గ్రామం శుభ్రంగా పరిశుభ్రంగా ఉందని హరిజనవాడ గ్రామస్తులు వాపోతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లో సుజాతనగర్ కలిపిన తర్వాత హరిజనవాడ వైపు అధికారులు కనీసం ఇటు వైపు చూడలేదని గ్రామస్తులు గుసగుసలాడుకుంటున్నారు. గ్రామంలో ఎక్కడి చెత్తకుప్పలు అక్కడే కనులకు దర్శనమిస్తుంటాయి. గ్రామంలో ఉన్న చేతిపంపుల చుట్టూ చెత్త పేరుకుపోయి చేతి పంపు వాడకం పూర్తిగా తగ్గించిన గ్రామస్తులు. గ్రామంలో కాలువలు శుభ్రం చేయక మురుగనీయులు ఎక్కడికి అక్కడ నిలిచిపోయి దోమలు వ్యాపించి డెంగ్యూ,టైఫాయిడ్ మలేరియా వంటి విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు అనుకుంటున్న మాట. అధికారుల కార్యాచరణ పూర్తిగా ఈ గ్రామం పై లోపించిందని సుజాతనగర్ మున్సిపాలిటీ అంటే సుజాతనగర్ ప్రధాన రోడ్డు నుండి వేపలగడ్డ వరకే అనేది ప్రజలలో నానుతున్న మాట. అసలు అరిజనవాడని మరిచిపోయిన అధికారులు. గ్రామం పై చిన్నచూపు చూస్తున్న పాలకవర్గం, రోడ్లపై చెత్త కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి ఎక్కడికి అక్కడ మురిగిపోయి దుర్వాసన వెదజల్లుతుంది. గ్రామం లోకి వెళ్లే రోడ్డు పక్కన గత కొన్ని నెలలుగా చెత్త వేయడం వల్ల దిబ్బగా ఏర్పడి దానిపై పచ్చని పసిరిక మరిచిన ఘటన హరిజనవాడ గ్రామంలో చూడవచ్చు. గతంలో నుండి అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చిన నేటికి ఫలితం రాని వైనం. గ్రామం చుట్టూ వరి పంటలు అధికంగా ఉండటం వలన గ్రామాల లో ఉన్నాయి ఇళ్లలోకి నీరు చొచ్చుకుపోయి ఎక్కడికి అక్కడ నిలిచి మురుగు వాసన వస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు అర్జునవాడ వైపు చూసి తక్షణ చర్యల్లో భాగంగా హరిజనవాడగ్రామం లో పారిశుధ్య పనులు నిర్వహించి, బ్లీచింగ్ పౌడర్ చల్లి, చెత్త చెదారం శుభ్రం చేసి గ్రామాన్ని పూర్తిస్థాయిలో సుందరీకరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# అటవీ పరిధిలో ట్రాన్సక్ట్ లైన్ సర్వే : రేంజర్ కిరణ్ కుమార్



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ ఏఐటీఈ 2026 సన్నాహాల్లో భాగంగా మండల పరిధిలోని రామంజిగూడెం బీట్ లో గురువారం ఆళ్లపల్లి రేంజర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ట్రయల్ వాక్ ట్రాన్సక్ట్ లైన్ సర్వే, డ్రిల్ నిర్వహించారు. ఈ వ్యాయామం సమయంలో ఏకోలాజికల్ యాప్ లో అవసరమైన అన్ని డేటా ఫారములను ఎలా సరిగ్గా పూరించాలో ఫారెస్ట్ సిబ్బందికి వారు శిక్షణ ఇచ్చారు. ఫారెస్ట్ ఫీల్డ్ సిబ్బందికి దాని నవీకరించబడిన లక్షణాలు డేటా ఎంట్రీ అవసరాలతో పరిచయం ఉందని నిర్ధారించుకోవడానికి వి ఏ ఎస్ యాప్ లో 2.0 యొక్క సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ సురేష్, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పత్తి రైతులను మోసం చేస్తున్న దళారులపై

# చర్యలు తక్షణమే తీసుకోవాలి

- సీసీఐ ధర ప్రకారం రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాలి
- పత్తి రైతులను మోసం చేస్తే సహించేది లేదు
- సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్

**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**
పత్తి రైతులను మోసం చేస్తున్న దళారి వ్యాపారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి తహసీల్దార్ భగవాన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిగొండ రాంబాబు మాట్లాడుతూ మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి దళారులు రైతుల వద్దకు వచ్చి తడిసిన పత్తి అంటూ అతి తక్కువ రూ 3000 లకు తీసుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. రైతులు వేయిలల్లో పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చిన తర్వాత గిట్టుబాటు ధర లేక రైతులు కుదేలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల వల్ల పత్తి పంట తడిసిందని పత్తి పంటకు గిట్టుబాటు ధర లేదు అంటూ రైతులను మోసం చేస్తూ తెచ్చిన పెట్టుబడి అప్పులు తీరక రైతులు ఆత్మహత్యలే శరణ్యం మని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మండలంలోని పంట కొనుగోలు దళారి వ్యాపారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అమాయకమైన ఆదివాసి,గిరిజన పేద రైతులను దళార్లు, వడ్డీ వ్యాపారులు తక్కువ ధరలకు పంటలు కొనుగోలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, బైరు ప్రసాద్, గద్దం వెంకటేశ్వర్లు, తేజావత్ జగ్గు, వర్షా కన్నయ్య, బొడ్డు కృష్ణ, కణితి కాంతారావు, పాల్గొన్నారు.

# ఈ నెల 16న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**- శాంతిరాము, గెర్షోము**
**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**
ఈ నెల 16న కొత్తగూడెం క్లబ్ ఆవరణలో జరిగే మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని 1969 స్టేట్ ప్రెసిడెంట్ వి.శాంతి రాము, గాంధీ పదం జిల్లా కన్వీనర్ చింతలచెరువు గెర్షోము కోరారు. గురువారం రామాంజనేయ కాలనీలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సారధ్యంలో అలుపెరుగని యోధులు నియోజకవర్గంలో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకునే రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి సహాయ సహకారముతో జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అర్హతలు 10వ 12వ అండర్ గ్రాడ్యుయేట్, డిప్లమా హోల్డర్, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, హోటల్ మేనేజ్మెంట్, డ్రైవర్, బి ఈ,




బీటెక్, ఎంటెక్, బిఏ, బిఎస్‌సి బికామ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ, పోస్ట్ గ్రాడ్యుయేట్, ట్రాన్స్ జెండర్ , చెవిటి, మూగ దివ్యంగులకు కూడ అవకాశాలు కలవు. ముఖ్యంగా సింగరేణి మేనేజింగ్ డైరక్టర్, అధికారులు ఈ జాబ్ మేళాని విజయవంతము చెయ్యాలని కోరారు.ఈ సమావేశంలో వి.శాంతి రాము, గాంధీ పదం కన్వీనర్ జిల్లా చింతల చెరువు గేర్షోము, వికలాంగుల ప్రెసిడెంట్ మంగీలాల్, రాము నాయక్, ఆటో నర్సయ్య, ఇస్మాయిల్, ఎర్రన్న రాజేశ్వరరావు, భాస్కర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాకర్స్ సమక్షంలో తాళ్లూరి నవీన్ జన్మదిన వేడుక

- పండ్ల కేక్ కత్తిరించి,వాకర్స్ కు సాత్విక ఆహారం ఏర్పాటు
- పాఠశాల విద్యార్థులకు పెన్నుల అందించి,మొక్కలు నాటిన నవీన్
- శుభాకాంక్షలు తెలిపిన వాకర్స్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది
- ప్రకృతి,పర్యావరణాన్ని కాపాడాలన్న తాళ్లూరి నవీన్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**
జూలూరుపాడు గ్రామానికి చెందిన తాళ్లూరి నవీన్ గురువారం మార్నింగ్ వాకర్స్ సమక్షంలో తన జన్మదిన వేడుకను జరుపుకున్నారు.నవీన్ పుట్టినరోజు సందర్భంగా వాకర్స్ సభ్యులు వివిధ పండ్లతో ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ ను నవీన్ కత్తిరించారు.వాకర్స్ నవీన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మార్నింగ్ వాకర్స్ సభ్యులకు వివిధ పండ్లు,డ్రై ఫ్రూట్స్ తొ ఏర్పాటు చేసిన సాత్విక ఆహారాన్ని అందించారు. జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నవీన్ తన పుట్టినరోజు సందర్భంగా పెన్నులను అందచేసారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ప్రతి రోజు క్రమం తప్పకుండా వాకింగ్, యోగా, వ్యాయామం చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తు ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని తెలిపారు.జింక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని,తన పుట్టినరోజు సందర్భంగా మిత్రులు ఏర్పాటు చేసిన విధంగా సహజ సిద్ధమైన పండ్లను ఉపయోగించి కేక్ ను తయారుచేసి ఉపయోగించవచ్చని తెలిపారు.బేకరీల్లో తయారుచేసిన కేకుల్లో కెమికల్స్ ఉంటాయని అవి ప్రాణాంతకమని పేర్కొన్నారు. ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు.యోగా చేయడం ద్వారా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు దూరం చేసుకోవచ్చని మిత్రుడు వేల్పుల బోస్ సూచించడంతో ప్రతి రోజు క్రమం తప్పకుండా యోగా చేస్తున్నానని,ఆరోగ్య సమస్యలు తగ్గాయని నవీన్ పేర్కొన్నారు. పర్యావరణంపై శ్రద్ధ,ప్లాస్టిక్ నివారణపై తిప్పర్తి శివ(ప్లాస్టిక్ శివ) చేస్తున్న కార్యక్రమాలు తనను ఎంతగానో ప్రభావితం చేసాయని తెలిపారు. ప్లాస్టిక్ నివారణ పర్యావరణహితం కోరుతూ తాను ప్లాస్టిక్ సంచులు,వస్తువులను నిషేధించానని నవీన్ పేర్కొన్నారు.తాను ఏ కార్యక్రమానికి వెళ్లినా స్టీల్ ప్లేట్, గ్లాస్ తీసుకువెళతానని నవీన్ చెప్పారు. ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాలనుకునే వారు తమ పుట్టినరోజు వేడుకలకు మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఎంచుకోవాలని సూచించారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తాళ్లూరి నవీన్ ధన్యవాదములు తెలిపారు.








## నేడు చైతన్యం

# డ్రగ్స్ పై యుద్ధం ర్యాలీ

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**
చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా జరిగే ర్యాలీలో పాల్గొనే విద్యార్థిని, విద్యార్థులకు 3000 బిస్కెట్ ప్యాకెట్లు, 5వేల వాటర్ బాటిల్స్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మరియు కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, చుంచుపల్లి సిఐ రాయల వెంకటేశ్వర్లు జూలూరుపాడు సిఐ శ్రీలక్ష్మి జూలూరుపాడు చంద్రగొండ ఎస్సైలు, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సీనియర్ సభ్యులు కోనేరు ట్రస్ట్ చైర్మన్ కోనేరు పూర్ణ చందర్రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్, కోశాధికారి శ్రీశైలం జయ కుమార్, షేక్ దస్తగిరి, ప్రవీణ్, సతీష్, సైమన్ పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలి..

- శాశ్వత ఆదాయానికి ఆయిల్ పామ్ సాగు ఉత్తమ మార్గం
- సమీకృత వ్యవసాయం రైతు కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి లభిస్తుంది
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన






**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**
తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను అందించే ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. గురువారం ఐ.డి.ఓ.సి. కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ఆయిల్ పామ్ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు సమగ్ర కార్యచరణ అవసరం అని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 23 మండలాల్లో 21,329 మంది రైతులు 83,850 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారు అని తెలిపారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను 14,500 ఎకరాల లక్ష్యంలో 8,163 ఎకరాల లక్ష్యాన్ని సాధించామని వివరించారు.జిల్లాలో ఉన్న 21 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో ప్రతి సంఘ పరిధిలో కనీసం 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని ఏపిసి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ పంట రైతులకు శాశ్వత ఆదాయం అందించే పంటగా నిలుస్తుందని, దీర్ఘకాలిక ఆదాయం కోసం ఇది ఉత్తమ మార్గమని ఆయన వివరించారు.జిల్లాలో ప్రస్తుతం సుమారు 80,000 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరుగుతోందని, అందులో కనీసం 10,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ప్రారంభించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. చిన్న, మధ్య తరహా రైతులు కనీసం ఒక ఎకరంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి, దానితో పాటు మునగను అంతర్పంటగా సాగు చేస్తే తక్కువ కాలంలోనే అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు.ఆయిల్ పామ్ సాగులో ఎకరానికి 57 మొక్కలు నాటవలసి ఉంటుందని, దానికి సుమారు రూ.10వేలు నుండి రూ.15వేలు వరకు ఖర్చు అవుతుందని వివరించారు. అంతర్పంటగా మునగ సాగు చేపడితే ఏడు నెలల్లోనే పంట చేతికి వచ్చి ఆదాయం లభిస్తుందని తెలిపారు. "రైతులు ఆయిల్ పామ్ సాగుతో పాటు కూరగాయల సాగు, పశుపోషణ, కోళ్ల పెంపకం వంటి సమీకృత వ్యవసాయ పద్ధతులు అనుసరిస్తే ఆదాయం విభిన్న మార్గాల్లో లభిస్తుంది. ఇది రైతు కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధిని అందిస్తుంది" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మొగ్రాళ్ల గొప్ప గ్రామానికి చెందిన రైతు కొర్స వెంకటమ్మ అవలంబిస్తున్న సమీకృత వ్యవసాయ పద్ధతులను అభినందించారు. ఆమె విధానం ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేపడుతున్న ప్రతి రైతు అంతర్పంటగా మునగ సాగు తప్పనిసరిగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుతో కలెక్షన్ పాయింట్ల ఏర్పాటు సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో దమ్మపేట మండలంలో ఉపగ్రహ ఆధారిత మోడల్ ఆయిల్ పామ్ ప్రాజెక్ట్ ప్రారంభించబడిందని పేర్కొన్నారు. దీని ద్వారా మొక్కల పెరుగుదల వంటి అంశాలను సాంకేతిక పద్ధతిలో పర్యవేక్షించడం సులభమవుతుందని వివరించారు.ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు అనేక ప్రోత్సాహకాలు, సబ్సిడీలు అందిస్తున్నదని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపునకు వినూత్న చర్యగా, అత్యధిక ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించిన మూడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను గుర్తించి వారికి సోలార్ డ్రైయర్లు బహుమతిగా అందజేయనున్నట్లు ప్రకటించారు.ప్రతి మండలంలో ఆదర్శ రైతులను గుర్తించి, వారి విజయగాథలను ఇతర రైతులతో పంచుకోవాలి. ఆయిల్ పామ్ సాగు, అంతర్పంటలు, పశుపోషణ వంటి సమీకృత వ్యవసాయ విధానాలు రైతు జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయి అని కలెక్టర్ అన్నారు.ఈ అవగాహన సదస్సులో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సహకార శాఖ అధికారి శ్రీనివాస్, గోద్రెజ్ ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా ఇన్‌చార్జ్ రామకృష్ణ, జిల్లా ఉద్యానవన, వ్యవసాయ శాఖలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, తెలంగాణ ఆయిల్ ఫెడ్ , గోద్రెజ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## గ్రామీణ ప్రాంతంలో గ్రీవెన్స్ డే....

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
మండల పరిధిలోని తొట్టిపంపు పంచాయతీ గ్రామంలో ఆది కర్మయోగి అభినయన్ కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహాలక్ష్మి మాట్లాడుతూ ఐటీడీఏ భద్రాచలం వారి ఆదేశానుసారం తొట్టిపంపు పంచాయతీలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తే 18 అప్లికేషన్లు వచ్చాయని, అందు లో ఆసరా పింఛన్లు 4,ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తులు 11, ఉపాధి హామీ జాబ్ కార్డు లో కుటుంబ సభ్యులను చేర్చుట 3 వచ్చాయన్నారు . వచ్చిన అప్లికేషన్లను సర్వే చేసి అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చేస్తామన్నారు .ఈ కార్యక్రమంలో ఆదికర్మ యోగ అభినయన్ సభ్యులు అన్నపురెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ఆంగోత్ వెంకటేశ్వరరావు, ఎస్టి హాస్టల్ వార్డెన్ వీరన్న అంగన్వాడి సూపర్వైజర్ అరుణ, పంచాయతీ కార్యదర్శి పిల్లి వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివాసీలకు, రగ్గుల పంపిణీ



**అశ్వారావుపేటటౌన్, సూర్య (మేజర్ న్యూస్)**
ఆదివాసి కుటుంబాలకు సత్తుపల్లి పట్టణానికి చెందిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్,అనువంశిక ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకళ్ళ సుధారాణి అండగా నిలిచారు. గురువారం మండలంలోని గాండ్ల గూడెం దగ్గరలో ఉన్న అటవీ ప్రాంతంలో ఉన్న రేగడ, జిల్లేడు పాక గ్రామాలలో నివాసం ఉంటున్న52 ఆదివాసి కుటుంబాలకు ఆమె రగ్గులు.. పిల్లలకు పోషకాహారంతో కూడిన ఆహారాన్ని అందించారు. వాస్తవానికి అడవి మధ్యలో వీరు నివసిస్తున్న ప్రాంతానికి సరైన దారి ఉండదు.కాలినడకన వెళ్లాల్సి ఉంటుంది. చలికాలంలో పేదరికంతో ఆదివాసీలు చలికి ఇబ్బంది పడుతూ రగ్గులు కొనలేని స్థితిని తెలుసుకుని సుధారాణి గురువారం తెల్లవారుజామున అనేక ప్రయాసకు ఓర్చి అక్కడికి వెళ్లారు. గడ్డకట్టించే చలిని ఆమె లెక్కచేయకుండా అక్కడికి వెళ్లి.. రగ్గులు పంపిణీ చేశారు.చంటి బిడ్డలకు పెట్టవలసిన ఉన్నంతలోనే పోషకాలతో నిండిన ఆహారాన్ని గురించి, మొక్కల ప్రాముఖ్యతను సంరక్షించుకోవలసిన ఆవశ్యకతను వివరించారు.



## పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- విధులను బహిష్కరించిన దమ్మపేట న్యాయవాదులు

**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)**
దమ్మపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిన్న జరిగిన నిర్మల్ లో న్యాయవాదిపై జరిగిన పోలీస్ దాడులకు నిరసనగా తెలంగాణ ఫెడరేషన్ పిలుపుమేరకు దమ్మపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరణ కారకులైన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్టేషన్ బెయిలు రద్దు చేయాలని దమ్మపేట బార అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానించి గురువారం విధులు బహిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ కుమార్ బాబు, జనరల్ సెక్రెటరీ గొంది మురళీమోహన్, సీనియర్ న్యాయవాదులు ముప్పిడి శ్యామ్ సుధాకర్, లక్కినేని నరేంద్రబాబు, జెవి నరేందర్, తామ బాలరాజు, షేక్ దర్గాపళి, గుల్ల భవాని, కృష్ణ యాదవ్, నల్లపు ఉదయ్ కుమార్, తీర్థలి సంజయ్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



# చదువుతో పాటు క్రీడా స్ఫూర్తి చాటాలి : కొండపల్లి శ్రీధర్

- మంచి కంటి నగర్ లో పిల్లల జాతర
- ప్రారంభమైన క్రీడా పోటీలు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

విద్యార్థులు, యువత విద్య తోపాటు క్రీడల్లో రాణించి, దేశ పౌరులుగా తీర్చిదిద్దబడాలని సిపిఎం అనుబంధ తెలంగాణ బాలోత్సవ్ పిల్లల జాతర ఇంచార్జ్ కొండపల్లి శ్రీధర్ అన్నారు. తెలంగాణ బాలోత్సవం సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పిల్లల క్రీడా పోటీలు ప్రారంభించారు. మంచి కంటి నగర్, పాలకోయ తండా విద్యార్థులు పలు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. నవంబర్ 14 చాచా నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని క్రీడ పోటీలు నిర్వహించడం సంతోషకరమని శ్రీధర్ అన్నారు. జన విజ్ఞాన నాయకురాలు కస్తూరి మాట్లాడుతూ.. క్రీడల్లో సత్తా ఉన్నప్పటికీ.. ప్రోత్సాహం కరువైన నేపథ్యంలో యువత రాణించలేక పోతుందని ఆరోపించారు. ప్రోత్సహించి, శిక్షణ ఇస్తే.. దేశం గర్వించదగ్గ క్రీడాకారులవుతారని పేర్కొన్నారు. బాలల దినోత్సవం స్ఫూర్తితో ప్రతిభా పాటవాలు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. తొలి రోజు క్రీడలు ఉత్సాహపూరిత వాతావరణంలో సాగాయి. శుక్రవారం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పొదిల తులసిరామ్, నిరంజన్, భాష నారాయణ, సోమలింగం, యాకూబ్, కొండ పల్లి క్రాంతి కుమార్, కొండపల్లి సీతారాం, భూక్య కవిత, సున్నం కవిత, స్థానికులు పాల్గొన్నారు.

## ఈత పోటీల్లో కొత్తగూడెం విద్యార్థుల ప్రతిభ...

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ జియాన్ స్విమ్మింగ్ పూల్ లో గురువారం 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో అండర్ 17 విభాగంలో కొత్తగూడెంకు చెందిన నవభారత్ స్కూల్ విద్యార్థి బండారు శ్రీ నాగ చైతన్య, కొత్తగూడెం కు చెందిన ఖమ్మం న్యూ విజన్ జూనియర్ కాలేజీ విద్యార్థి కొట్టే సాయి శ్రీ వాత్సవ్ లు అత్యంత ప్రతిభ కనబరిచారు. శ్రీ నాగచైతన్య 100 మీటర్ల బటర్ఫ్లై, 200 మీటర్ల ఇండివిడ్యువల్ మెడ్లే విభాగాల్లో కాంస్య పతకాలు సాధించగా, కొట్టే సాయి శ్రీ వాత్సవ్ 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ విభాగంలో కాంస్య పథకం సాధించారు. వీరిని స్విమ్మింగ్ కోచ్ లు హనుమంత రాజు,శామ్యూల్,సామంత్, రాంబాబు, సంధ్య లు ప్రత్యేకంగా అభినందించారు.

# గిరిజన క్రీడాకారుడికి ఆరోగ్య జీవన యాత్ర సభ్యులు ఆర్థిక ప్రోత్సాహం

- రన్నింగ్,హై జంప్ లో జాతీయ స్థాయిలో ఎంపికైన కల్తి అశోక్
- అశోక్ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించిన వాకర్స్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలోని వీరభద్రపురం గ్రామానికి చెందిన గిరిజన క్రీడాకారుడు కల్తి అశోక్ రన్నింగ్,హై జంప్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరచడం ద్వారా జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.ఆర్థిక పరిస్థితి అనుకూలించకపోవడంతో అశోక్ దాతల ప్రోత్సాహం కొరకు ఎదురు చూస్తున్నాడు. ప్రస్తుతం అశోక్ ఖమ్మంలో డిగ్రీ చదువుతున్నాడు. ఆటలపై అమితాసక్తి కలిగిన అశోక్ రన్నింగ్, హై జంప్ లో మంచి ప్రతిభ కనబరచేవాడు. జిల్లా,రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు.అశోక్ దాతల ఆర్థిక సహాయం కొరకు చూస్తున్నాడన్న సమాచారం తెలుసుకున్న జూలూరుపాడు ఆరోగ్య జీవన యాత్ర వాకింగ్,యోగ సభ్యులు గిరిజన విద్యార్థి అశోక్ గురువారం ఆయన నివా సంలో కలిసారు. జాతీయస్థాయికి ఎంపికైన అశోక్ ను శాలువాతొ సత్కరించారు. తమ బాధ్యతగా రూ 6వేలను అందించారు. జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని వాకర్స్ ఆకాంక్షించారు. అశోక్ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతం నుంచి జాతీయస్థాయిలో ఎంపిక కావడం జూలూరుపాడు మండలానికి ముఖ్యంగా తన గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. తనను అభినందించిన వాకర్స్ కు అశోక్ కృతజ్ఞతలు తెలి పారు.ఈ కార్యక్రమంలో సభ్యులు తిప్పర్తి శివ, యదలపల్లి వీరస్వామి,షేక్ జానీ, నరసింహారావు, షేక్ బుడేన్ పాషా, వేల్పుల బోస్, గడిదేశి ప్రేమ్ కుమార్,పెండ్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి

- కిసాన్ కపాస్ యాప్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలి
- అన్నవరపు సత్యనారాయణ డిమాండ్.



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)**

సిసిఐ పత్తి కొనుగోలో నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలని, కిసాన్ క యాప్ రిజిస్ట్రేషన్ ను ఉపసంహరించుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొండికుంటలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు మూలంగా పత్తి పంట పొలాల్లో వర్షం నీరు నిల్వ ఉండి మొక్కలు వేర్లు నీరు చిచ్చు పడి, ఆకులు రాలి, కాయలు నల్లబారి పంట దిగుబడి మూడవ వంతు కి పడిపోయిందన్నారు. అరకోరగా రైతు చేతికి వచ్చిన పత్తి కూడా సిసిఐ కఠిన నిబంధనలు పెట్టి కొనుగోలు చేయడం లేదన్నారు. జిల్లాలో సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసిన ఆ కేంద్రాల వద్ద నిబంధన పేరుతో కొనుగోలు చేయడంలో లేదని,ప్రైవేటు ట్రేడర్స్ రైతుల బలహీనతను ఆసరా చేసుకొని చాలా తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ తీసుకు వచ్చి, కఠిన నిబంధనలు విధించి పత్తి రైతులను గోస పెడుతున్నారన్నారు, కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ లో అనేక టెక్నికల్ సమస్యలు తలెత్తి అగచాట్లు పడుతున్నారన్నారు. తేమశాతం 8-12 శాతం నిబంధనలు , ఎకరాకు ఏడు క్వింటాళ్ల కొనుగోలు నిబంధన, నాణ్యత ప్రమాణాలు సడలించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలకు రూ 8110 పత్తి రైతులకు అందించాలని కోరారు.వ్యవసాయ మార్కెట్ల ఆవరణం లో సిసిఐ పత్తి కొనుగోలు చేయడం ద్వారా రైతులకు ప్రభుత్వ , ప్రైవేటు ట్రెండింగ్ ఒకే చోట అందుబాటులో ఉంటుందన్నారు.పత్తి రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు జిల్లాలో 2,27,000 ఎకరాల పత్తి సాగు చేసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని దిగుబడి తగ్గి ధర పడిపోయి వందల కోట్ల రూపాయలు జిల్లా రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. పత్తి రైతులు సమస్యలు పరిష్కారం కోసం ఐక్య రైతు ఉద్యమమే మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కార్యదర్శి సాంబశివరావు, వెంకన్న, రాములు, అశోక్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాఘవులు, వెంకటరమణ, దండి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సోలార్ విద్యుత్ విస్తరణకు చర్యలు వేగవంతం చేయాలి

**- టీజీ రెడ్కో ఛైర్మన్ ఎ. శరత్**

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**

జిల్లాలో సోలార్ విద్యుత్ విస్తరణకు చర్యలు వేగవంతం చేయాలి అని టీజీ రెడ్కో ఛైర్మన్ ఎ. శరత్ అన్నారు.ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం, తెలంగాణ రాష్ట్ర పునరుత్పత్తి శక్తి అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఎ. శరత్, ఐఏఎస్ (రిటైర్డ్) ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ల స్థాపన, సౌర శక్తి వినియోగంపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సౌర విద్యుత్ వినియోగ విస్తరణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, వ్యవసాయ పంపులు మొదలైన చోట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని, అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని కలెక్టర్ తెలిపారు.ఛైర్మన్ ఎ. శరత్ మాట్లాడుతూ, పీఎం కుసుమ్ పథకం కింద అమలవుతున్న సౌర విద్యుత్ ప్రాజెక్టుల పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. సౌర శక్తి వినియోగం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సదుపాయాలు మెరుగుపడతాయని, రైతులు శాశ్వతంగా లబ్ధి పొందుతారని తెలిపారు. ఇందిరా సౌర గిరి జలవికాసం పథకం కింద బోర్లు వేయడానికి తగిన ప్రదేశాలను శాస్త్రీయ పద్ధతిలో గుర్తించాలని ఆదేశించారు. భూగర్భ జలాల లభ్యత, భూసర్వే నివేదికలు, రైతుల సాగు అవసరాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సాంకేతిక నిపుణుల సూచనలతో బోర్లు వేయాలని ఆయన సూచించారు.జిల్లాలో మహిళా సంఘాల ద్వారా రెండు మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి సుజాతనగర్ మండలం లక్ష్మీదేవిపల్లి మరియు మణుగూరు మండలం ఉడతనేని గుంపులో స్థలాలు కేటాయించబడ్డాయని, వీటి స్థాపనకు అవసరమైన చర్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా మోడల్ సోలార్ గ్రామాలను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ లక్ష్యంతో 80 గ్రామాలను గుర్తించారని, అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గండుగుల పల్లి గ్రామాన్ని ఆదర్శ సోలార్ గ్రామంగా అభివృద్ధి చేయడానికి ఎంపిక చేసినట్లు ఆయన వెల్లడించారు. గ్రామంలో అన్ని ఇళ్లకు సోలార్ సదుపాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.అదేవిధంగా, ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ ఎ. శరత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోలార్ విద్యుత్ వినియోగం ద్వారా ప్రభుత్వ భవనాల విద్యుత్ ఖర్చులు తగ్గడమే కాక, అవి పర్యావరణానికి అనుకూల నమూనాలుగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో, పీఎం సూర్య



ఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని ఛైర్మన్ ఎ. శరత్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా విద్యుత్ శాఖ అధికారి మహేందర్, టి జి ఆర్ జి డి సి ఓ జిల్లా మేనేజర్ రాజేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వీకే కోల్ మైన్ "సౌధ "ఆఫ్ లోడింగ్ కంపెనీ

- రాజకీయ పలుకుబడితో ఉత్పత్తినే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోంది
- కార్మికుల రక్షణను గాలికి వదిలేసిన వీకే కోల్ మైన్ "సౌధ "ఆఫ్ లోడింగి కంపెనీ
- ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో నిబంధనలకు విరుద్ధంగా వీకే కోల్ మైన్ అప్లోడింగ్ కంపెనీ పనిచేస్తుందని ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వి మల్లికార్జున్ రావు ఒక ప్రకటనలో ఆరోపించారు. రాజకీయ పలుకుబడితో ఉత్పత్తినే లక్ష్యంగా పెట్టుకొని కార్మికుల రక్షణను గాలికి వదిలేసి పనిచేస్తుందని ఆరోపించారు. అంతేగాక కార్మిక చట్టాలకు తూట్లుపొడుస్తున్న సౌధ కంపెనీ పై ఆయన మండిపడ్డారు.బుధవారం ఉదయం 9:30 గంటలకు మొదటి షిఫ్ట్ లో కాలంచెల్లిన,ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేని పోత లోడర్ పై గంప అచ్చయ్య(35) అనే డ్రైవర్ లోడ్ తో వస్తుండగా అదుపుతప్పి పల్టీ పడిందని దాంతో డ్రైవర్ కు తీవ్రగాయాలయ్యాయన్నారు. గాయాలపాలైన కాంట్రాక్ట్ కార్మికుడికి ఆక్సిడెంట్ రిపోర్ట్ రాయకుండా, సింగరేణి ఆసుపత్రిలో వైద్యం అందించకుండా ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం అందించడంతో సౌధ కంపెనీ పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే తమకున్న రాజకీయ పలుకుబడి ఉపయోగించుకొని కనీస రక్షణసూత్రాలు పాటించకుండా ఉత్పత్తిని ధ్యేయంగా పెట్టుకొని కార్మికుల ప్రాణాలతో సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీ యాజమాన్యం చలగటం ఆడుతుందనీ విమర్శించారు. కాగా వీకే కోల్ మైన్ ఆఫ్ లోడింగ్ క్వారీలో అదుపుతప్పి బోల్తాపడిన లోడర్ నెంబర్–11 కాలం చెల్లడమే కాక పాతదైపోయిందని వివరించారు. ఆ లోడర్ కి ఎలాంటి ఫిట్నెస్ సర్టిఫికెట్ లేదని, కనీసం నంబర్ ప్లేట్ కూడా లేదని తెలిపారు,సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికుడు విధులు నిర్వహించాలంటే కొన్ని నిబంధనలు ఉంటాయని వాటిని సైతం బేఖారతు చేస్తూ సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీనీ సదరు కాంట్రాక్టర్ నడుపుతున్నాడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు,సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి ఆసుపత్రి నుండి మెడికల్ ఫీట్ సర్టిఫికెట్, సింగరేణి వీటిసి నందు శిక్షణపొంది అర్హతకలిగిన సర్టిఫికెట్ పొంది క్వారీ లో విధులు నిర్వహించాల్సింటుందన్నారు. అవి ఏమి లేకుండా రాజకీయ పలుకుబడితో ఇష్టారాజ్యంగా సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీ నడిపిస్తుంది అని అన్నారు.అదేవిధంగా జరిగిన ప్రమాదంలో గాయపడ్డ కాంట్రాక్ట్ కార్మికుడు అచ్చయ్య కి క్వారీ లో విధులు నిర్వహించడానికి ఎలాంటి అర్హత కలిగిన సర్టిఫికెట్స్ లేవని అందుకే ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా డిజిఎంఎస్ స్థాయి అధికారితొ జరిగిన ప్రమాదంపై,



అలాగే కార్మిక చట్టాలకు తూట్లుపొడుస్తున్న ఇలాంటి సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీ పై ఒకసారి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేగాక ఆ కంపెనీ పై చర్య తీసుకోనీ కార్మికుల ప్రాణాలను కాపాడాలని ఎఐటియుసి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## చైతన్యం డ్రగ్స్‌పై యుద్ధం ర్యాలీని విజయవంతం చేయండి

- చైతన్యం డ్రగ్స్‌పై యుద్ధం ర్యాలీని విజయవంతం చేయండి
- మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**



భద్రాద్రి జిల్లాలో గంజాయి సహా మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు చేపట్టిన "చైతన్యం డ్రగ్స్‌పై యుద్ధం" కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం 9 గంటలకు లక్ష్మీదేవి పల్లి మార్కెట్‌యార్డు నుంచి కొత్తగూడెం ప్రకాశం స్టేడియం వరకు జరిగే ముగింపు ర్యాలీని ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆమె కోరారు.మత్తు పదార్థాల ప్రభావం నుంచి యువతను దూరంగా ఉంచడం సమాజ బాధ్యత అని, డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని సీతాలక్ష్మి పిలుపునిచ్చారు.

## సింగరేణి లో బొగ్గు నాణ్యత వారోత్సవాలు-2025

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**

సింగరేణిసంస్థ వ్యాప్తముగా అన్ని గనులు, డిపార్ట్మెంట్లు మరియు ఎస్‌టిపిపి థర్మల్ ప్లాంట్ ల లో ఈనెల 13 నుండి 19వరకు నిర్వహించే బొగ్గు నాణ్యత వారోత్సవాలు –2025 లో భాగముగా గురువారం కార్పొరేట్ క్వాలిటి డిపార్ట్మెంట్ కార్యాలయంలో జనరల్ మేనేజర్(క్వాలిటీ) జె.వెంకట రమణ ముఖ్య అతిథిగా హాజరై నాణ్యతా పతాకాన్ని ఆవిష్కరించి, బొగ్గు నాణ్యత వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్(క్వాలిటీ) జె.వెంకట రమణ మాట్లాడుతూ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్‌ఆ దేశాల మేరకు సింగరేణి వ్యాప్తముగా నాణ్యమైన ఉత్పత్తే– వినియోగదారుల సంతృప్తి" అనే నినాదంతో బొగ్గు నాణ్యత వారోత్సవాలు –2025 నిర్వహించుకుంటున్నామని, మన సింగరేణి సంస్థ దక్షిణ భారతదేశంలోనే అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థగా దేశంలోని వివిధ సంస్థలకు ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు నాణ్యమైన బొగ్గును గత 136 సంవత్సరాలుగా సరఫరా చేస్తూ మన దేశ ఆర్థిక ప్రగతిలో సుస్థిర స్థానం సంపాదించుకొన్నది. అయితే, ప్రస్తుత పోటీ మార్కెట్లో ఇతర బొగ్గు సంస్థలకు ధీటుగా సింగరేణి సంస్థ కూడా తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను పాటిస్తుందని, ఏ సంస్థ కైనా దాని మనుగడ మరియు పురోభివృద్ధి ఆ సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతలతో పాటు ఉత్పత్తి అయిన వస్తు వు "నాణ్యత " పై ఆధారపడి ఉంటుంది అని తెలిపారు. నాణ్యత అనేది ఒక్క బొగ్గు ఉత్పత్తి లోనే



కాకుండా అన్ని డిపార్ట్మెంట్ లలో, వర్క్ షాప్ లలో మరియు ప్రతీ ఒక్క పనిలో కూడా నాణ్యత పాటించాలని తద్వారా అలాగే ఈ నాణ్యత వారోత్సవాలలో ప్రతీ ఒక్క సింగరేనియుణ్ణి భాగస్వామి చేయాలని కోరారు. అదే విధముగా మనం చేసే బొగ్గు ఉత్పత్తి లో నాణ్యత పాటించి, నాణ్యమైన బొగ్గును సరఫరా చేయటం వలన వినియోగదారుల సంపూర్ణ విశ్వాసాన్ని పొందటం సాధ్యమవుతుందనే విషయాన్ని మనము గ్రహించాలన్నారు. అదే విధంగా పనిలో కూడా నాణ్యత పాటించాలని, సమయపాలన పాటించాలని సూచించారు.అనంతరం బొగ్గు ఉత్పత్తిలో ఎల్లవేళలా నాణ్యత ప్రమాణాలను పాటిస్తామని ఉద్యోగులందరిచే నాణ్యత ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటి అధికారులు ఏ.లోగనాథన్, జి.దుర్గా ప్రసాద్, ఎం.మంగిలాల్, ఈ. ఈశ్వరయ్య, జి.రవి, క్వాలిటి డిపార్ట్మెంట్ పిఏ ఎన్ఎల్‌వి ప్రసాద్ మరియు క్వాలిటి డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో బొగ్గు నాణ్యతా వారోత్సవాలు-2025

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)**

కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలో బొగ్గు నాణ్యతా వారోత్సవాలను గురువారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించారు. ఈ బొగ్గు నాణ్యతా వారోత్సవాలు ఈనెల 13 నుండి 19 వరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కొత్తగూడెం ఏరియా జిఎం నాణ్యతా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం సారథ్యంలో మన సింగరేణి సంస్థ దక్షిణ భారత దేశంలోనే అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థగా దేశంలోని వివిధ సంస్థలకు ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు న్యాయమైన బొగ్గును గత 135 సంవత్సరాలుగా సరఫరా చేస్తూ మన దేశ ఆర్థిక ప్రగతిలో సుస్థిర స్థానం సంపాదించుకుందన్నారు. ప్రస్తుత పరిస్థితులు సింగరేణి సంస్థ బొగ్గు మార్కెట్లో తీవ్రమైన పోటీని ఎదుర్కొంటుందని, అందువల్ల పోటీ తట్టుకునేందుకు ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా నాణ్యతా ప్రమాణమును అర్థం చేసుకొని సంస్థలో పని చేస్తున్న అందరూ కూడా తమ విధి నిర్వహణలో చిత్త శుద్ధితో మట్టి, రాయిని వేరు చేసి నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసి సంస్థ పురోభివృద్ధికి మరియు సంస్థ గౌరవ మర్యాదలు పెరిగేలా వినియోగదారుల సంతృప్తి మేరకు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా పనిలో కూడా నాణ్యత పాటించాలని, సమయపాలన పాటించాలని సూచించారు.అనంతరం కొత్తగూడెం ఏరియా లోని అన్ని గనులు,డిపార్ట్మెంట్లలో కూడా ఆయా గనుల మేనేజర్లు, అధిపతులు ఉద్యోగులందరిచే నాణ్యతా పతాకాన్ని ఆవిష్కరించి, అందరిచే నాణ్యతా ప్రతిజ్ఞ చేపించారు.తదుపరి క్వాలిటి ఎస్.ఓ.ఎం కే. సత్యనారాయణ రాజు అందరిచే నాణ్యతా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి బ్రాంచ్ సెక్రెటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి గౌస్, ఎస్ఓటు జిఎం జి. వి. కోటి రెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ, డిజిఎం (పర్సనల్) జి.వి.మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, క్వాలిటి ఎస్.ఓ.ఎం కే.సత్యనారాయణ రాజు, ఇతర కొత్తగూడెం ఏరియా వివిధ విభాగాధిపతులు, శాఖాధిపతులు, అధికారులు, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలి

- బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ వీరు నాయక్

**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేసి 100% ఉద్యోగాలు స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలని భద్రాది కొత్తగూడెం గిరిజన సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ భానోత్ వీరు నాయక్ డిమాండ్ చేసారు. గురువారం మండలకేంద్రారంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 5వ షెడ్యూల్ ఏరియాలో ఆర్టికల్ 244(1) పార్ట్ ఏ, బి, సి,డి అనుసరించి నివాసాలు, నిధులు, ఉద్యోగాలు, భూముల క్రయవిక్రయాలు స్థానిక గిరిజనులకే 100% సర్వహక్కులు ఉంటాయని చెబుతుందన్నారు. రాజ్యాంగం లోని ఈ నిబంధనను అనుసరించి ప్రభుత్వం షెడ్యూల్ ఏరియా ప్రాంతంలో 1/70 యాక్ట్, పిసా చట్టం, ఎల్ టి ఆర్ చట్టం, విద్యా రంగంలో జీవో నెంబర్ 3 మరియు జీవో నెంబర్24 అమలు చేస్తుంది. 2020 ఏప్రిల్ 4 న సుప్రీంకోర్టు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం మాత్రమే విచారణ చేసి 5వ షెడ్యూల్ ని పరిగణలోకి తీసుకోకుండా ఏజెన్సీ చట్టాలకు సంబంధంలేని జస్టిస్ ఇందిరా సహాని కేసు అంశంలో 50 శాతం రిజర్వేషన్ మించరాదని జడ్జిమెంట్ ఇవ్వడం జరిగిందన్నారు.. ఒక్క ఏజెన్సీ ఎస్టీలకు 100 శాతం రిజర్వేషన్ ఇవ్వటం ఏంటని ప్రశ్నించారు. 50 శాతం రిజర్వేషన్ కంటే ఎక్కువ మించరాదని, ఇది సమానత్వపు హక్కుకు విరుద్ధమని.. జీవో నెంబర్ 3 కి వ్యతిరేకంగా తీర్పు ఇస్తూ తెలుగు




రాష్ట్రాలను వివరణ కోరటం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు సరైన సమాధానాన్ని సుప్రీంకోర్టుకు అందజేయడంలో విఫలమయ్యాయన్నారు. ప్రభుత్వం జీవో నెంబర్ 3 ని మరియు 24 ని రద్దు చేస్తూ గెజిట్ విడుదల చేయలేదని, ఈ అంశంపై ఆదివాసి ఉపాధ్యాయ సంఘం హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ఏరియాలో 100% ఉద్యోగాలు స్థానిక గిరిజనులకే చెందుతాయని హైకోర్టు స్టే ఇచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూడా జీవో నెంబర్ 3ని మరియు 24 కానీ రద్దు చేస్తూ ఎటువంటి సర్కిలర్ విడుదల చేయలేదు. అలాంటప్పుడు అమల్లో ఉన్న జీవో3 ప్రకారం కనీసం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారమైన 50 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం వి దిశగా ట్రైబల్ అడ్వజరీ కమిటీ తీర్మానంతో రాష్ట్ర శాసనసభలో ప్రత్యేక బిల్లును ప్రవేశ పెట్టి జీవో నెంబర్ 3 స్థానంలో మరొక జీవోను రూపకల్పన చేయాలని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఏజెన్సీలో 10 శాతం రిజర్వేషన్ అమలు చేయటం ఇది రాజ్యాంగం లోని 5 వ షెడ్యూల్ కు విరుద్ధమన్నారు. గత డీఎస్సీ నోటిఫికేషన్ పరిశీలిస్తే భద్రాది కొత్తగూడెం సంపూర్ణంగా ఏజెన్సీ జిల్లా తీసుకుంటే కేటాయించిన పోస్టుల 447 ఇందులో ఎస్టీలకు కేటాయించిన పోస్టులు 39 మాత్రమే.. 100% అమలు చేస్తే 447 పోస్టులు కూడా గతంలో లాగా స్థానిక గిరిజన అభ్యర్థులతోనే భర్తీ అవుతాయి. కనీసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 50 శాతం భర్తీ చేసిన సుమారు 223 పోస్టు లు స్థానిక గిరిజనులకు దక్కే అవకాశం ఉండేదన్నారు. ఏజెన్సీలో స్థానిక గిరిజన నిరుద్యోగ యువతకు జరుగుతున్న అన్యాయాన్ని, మన ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన నిరుద్యోగుల భవిష్యత్తు అనే నినాదంతో భద్రాది కొత్తగూడెం గిరిజన జేఏసీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో తాసిల్దార్, ఆర్డిఓ, ఐటిడిఏ, కలెక్టరేట్, మంత్రులు, ఎమ్మెల్యేల, ఇంటి ఎదుట ఆందోళన, నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టకపోతే ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన నిరుద్యోగ యువత కు మరింత అన్యాయం జరిగే ప్రమాదం ఉంది.. ప్రభుత్వం తక్షణమే స్పందించి జీవో నెంబర్ 3 స్థానంలో మరొక జీవో పునరుద్ధరణ చేయాలని లేనియెడల ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న 33 తెగలకు చెందిన కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా ప్రతినిధులు , మన గూడాలు,తండాలు మమేకమై దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్నీ హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో జేఏసీ ప్రధాన కార్యదర్శులు భూక్యా చందు నాయక్ , గూగుల్ కేశవ్ నాయక్ , మూడ్ జయరాం చౌహన్, గౌరవ సలహాదారులు బానోత్ గోబ్రియా నాయక్,జేఏసీ కో కన్వీనర్లు గుగులోత్ భద్రు,భూక్య గిరి ప్రసాద్, లావుడ్య హనుమంతు నాయక్, భూక్య రాజా,ధరావత్ వెంకన్న, గూగులోత్ చందర్,బానోత్ రాందాస్, మాలోత్ రాకేష్, బానోత్ వంశీ, సోషల్ మీడియా ఆర్గనైజర్ గుగులోత్ వినోద్ , తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాల్వంచకు చెందిన గూగుల్ బద్రు నాయక్, భూక్య గిరి ప్రసాద్ , లకు కో. కన్వీనర్లుగా నియామక పత్రాన్ని అందజేశారు.

# 16న కొత్తగూడెంలో జరిగే మెగా జాబ్ మేళా ను సద్వినియోగపరచుకోవాలి

- ఐఎన్టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రజాక్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**

ఈనెల 16 న జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకోవాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ప్రకటనలో కోరారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన గల కొత్తగూడెం క్లబ్, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు జరుగనుందని తెలిపారు.ఈ జాబ్ మేళా కార్యక్రమము తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే కునంనేని సాంబశివ రావు ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సీఎన్ఎండి ఎన్.బలరాం, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు సూచన మేరకు ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ రిప్రెసెంటేషన్ ద్వారా కొత్తగూడెం ఏరియా సింగరేణి వారి సహకారంతో జరుగుతుందని తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రైవేట్ కంపెనీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నట్లు కావున కొత్తగూడెం పరిసర ప్రాంత గ్రామాలలో నివాసం ఉంటున్న నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై వారి జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలన్నారు.ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని, అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యేటప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, వాటి



జిరాక్స్ కాపీలు వెంట తీసుకొని రావాలని సూచించారు.

# కొత్తగూడెం ఏరియాలో బొగ్గు నాణ్యతా వారోత్సవాలు-2025

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)**

కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలో బొగ్గు నాణ్యతా వారోత్సవాలను గురువారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించారు. ఈ బొగ్గు నాణ్యతా వారోత్సవాలు ఈనెల 13 నుండి 19 వరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కొత్తగూడెం ఏరియా జిఎం నాణ్యతా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం సారధ్యంలో మన సింగరేణి సంస్థ దక్షిణ భారత దేశంలోనే అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థగా దేశంలోని వివిధ సంస్థలకు ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు న్యాయమైన బొగ్గును గత 135 సంవత్సరాలుగా సరఫరా చేస్తూ మన దేశ ఆర్థిక ప్రగతిలో సుస్థిర స్థానం సంపాదించుకుందన్నారు. ప్రస్తుత పరిస్థితులు సింగరేణి సంస్థ బొగ్గు మార్కెట్లో తీవ్రమైన పోటీని ఎదుర్కొంటుందని, అందువల్ల పోటీ తట్టుకునేందుకు ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా నాణ్యతా ప్రమాణమును అర్థం చేసుకొని సంస్థలో పని చేస్తున్న అందరూ కూడా తమ విధి నిర్వహణలో చిత్త శుద్ధితో మట్టి, రాయిని వేరు చేసి నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసి సంస్థ పురోభివృద్ధికి మరియు సంస్థ గౌరవ మర్యాదలు పెరిగేలా వినియోగదారుల సంతృప్తి మేరకు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా పనిలో కూడా నాణ్యత పాటించాలని, సమయపాలన పాటించాలని సూచించారు.అనంతరం కొత్తగూడెం ఏరియా లోని అన్ని గనులు,డిపార్ట్మెంట్లలో కూడా ఆయా గనుల మేనేజర్లు, అధిపతులు ఉద్యోగులందరిచే నాణ్యతా పతాకాన్ని ఆవిష్కరించి, అందరిచే నాణ్యతా ప్రతిజ్ఞ చేపించారు.తదుపరి క్వాలిటి ఎస్.ఓ.ఎం కే. సత్యనారాయణ రాజు అందరిచే నాణ్యతా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి బ్రాంచ్ సెక్రెటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి గౌస్, ఎస్ఓటు జిఎం జి. వి. కోటి రెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ, డిజిఎం (పర్సనల్) జి.వి.మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, క్వాలిటి ఎస్.ఓ.ఎం కే.సత్యనారాయణ రాజు, ఇతర కొత్తగూడెం ఏరియా వివిధ విభాగాధిపతులు, శాఖాధిపతులు, అధికారులు, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

